TELTEL/2023/88710

# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

www.telanganamuchatlu.in


వరంగల్ సంపుటి : 2 సంచిక : 46 మంగళవారం 12 - 11 - 2024 పేజీలు : 08 వెల : 5 www.telanganamuchatlu.in




## సీఎం రేవంత్ రెడ్డికి షాక్ ఇస్తున్న సమగ్ర కుటుంబ సర్వే

హైదరాబాద్/ నవంబర్11 :

తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వే కొన సాగుతుంది. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మ కంగా తీసుకుని నిర్వహిస్తున్న ఈ సమగ్ర కుటుంబ సర్వేలో రాష్ట్రవ్యాప్తంగా అనేక జిల్లాలలో బహిష్కరణల పర్వం కొనసాగుతుంది. రేవంత్ రెడ్డికి షాక్ ఇస్తూ గ్రామస్తులు కుల గణన సర్వేను బహిష్కరిస్తున్నారు. ఇదే సమయంలో రేవంత్ సర్కార్ ముందు అనేక డిమాండ్లను కూడా పెడుతున్నారు.



### ములుగు జిల్లాలోని గ్రామంలో సర్వే బహిష్కరణ

తాజాగా ములుగు జిల్లాలోని ఏటూరునాగారం మండలంలో ఐలాపూర్ షెడ్యూల్డ్ తెగ గ్రామపంచాయతీకి చెందిన పలువురు తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను బహిష్కరించారు. తమ గ్రామానికి ఇప్పటివరకు తారు రోడ్డు నిర్మాణం జరగలేదని దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచినా తమ గ్రామం అభివృద్ధి చెందలేదని వారు ఆరోపించారు.

### సర్వే బహిష్కరణకు కారణం ఇదే


గత ప్రస్తుత ప్రభుత్వాలు తమ గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టలేదని పేర్కొన్నారు. గిరి వికాస పథకం ద్వారా బోర్లు వేసి ఏడు సంవత్సరాలు గడుస్తున్నా ఆ బోర్లకు ఇప్పటివరకు కరెంటు కనెక్షన్ ఇవ్వలేకపోయామని, తమ గ్రామానికి మౌలిక సదుపాయాలు కల్పించే వరకు తాము సర్వేను బహిష్కరిస్తామని తేల్చి చెప్పారు.

### నిర్మల్ జిల్లాలోనూ సర్వే బహిష్కరణ

ఇక ములుగు జిల్లాలోని ఐలాపూర్ గ్రామం మాత్రమే కాదు, నిర్మల్ జిల్లాలోని దిలావర్ పూర్, గుండంపెల్లి గ్రామాలలో ప్రజలు కూడా కులగణన సర్వేను బహిష్కరించారు. అక్కడ నిర్మిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా వారు గత కొద్దిరోజులుగా ఆందోళనలు చేస్తు న్నారు. ఇక ఇదే సమ యంలో ప్రభుత్వం సమగ్ర

2 లో

## భారత దేశంలో అతి పొడవైన నాన్ స్టాప్ రైలు



హైదరాబాద్/ నవంబర్11 :

భారతదేశంలో ప్రస్తుతం రైల్వే అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. తక్కువ ఛార్జీలతో మధ్యతరగతి ప్రజలకు అత్యంత భద్రతతో కూడిన ప్రయాణ సాధనం కావడంతో ప్రధానమంత్రి నరేంద్రమోడీ కూడా రైల్వేపై ప్రత్యేక శ్రద్ధ కనపరు స్తున్నారు. రోజురోజుకు భారతీయ రైల్వే అభివృద్ధి పథంలో పయనిస్తోంది

దీనిలో భాగంగానే వందేభారత్ లాంటి సెమీ హైస్పీడ్ రైళ్లను ప్రవేశపెట్టారు. వచ్చే ఏడాది చివరలో ముంబయి-అహ్మదాబాద్ మధ్య బుల్లెట్ రైలు అందుబాటులోకి రాబోతోంది. తక్కువ ఛార్జీలతో అన్ని సౌకర్యాలుండే నాన్ ఏసీ వందే సాధారణ్ రైళ్లు కూడా పట్టాలెక్కుతున్నాయి. ఏకంగా 493 కిలోమీటర్ల ప్రయాణం అలాగే ఈ ఏడాది చివరలో తొలి హైడ్రోజన్ రైలు నడవబోతోంది. వందేభారత్ ను మించిన వేగంతో ఇది ప్రయాణించబోతోంది. వందేభారత్ కంటే ముందే పట్టాలెక్కిన ఓ సాధారణ ఎక్స్ ప్రెస్ రైలు దేశంలో అత్యంత పొడవైన

2 లో

## వికారాబాద్ ఫార్మాసిటీ ఘటనపై హరీష్ రావు ఫైర్



హైదరాబాద్/ నవంబర్11 :

గరీబీ హటావో అని ఇందిరా గాంధీ గారు పిలుపు నిస్తే.. ఫార్మా సిటీ పేరుతో పచ్చని పంట పొలాల నుంచి కిసాన్ హటావో అని పిలుపునిస్తున్నారు రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి హరీష్‌రావు విరుచుకుపడ్డారు. రేవంత్ పాలన పిచ్చోడి చేతిలో రాయిలా తయారైందన్నారు. ఆ రాయి ఈరోజు ముఖ్యమంత్రి సొంత జిల్లా అయిన వికారాబాద్ రైతన్నల నెత్తిన పడిందన్నారు.

వికారాబాద్ జిల్లా ఫార్మాసిటీ ఘటనపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. గరీబీ హటావో అని ఇందిరా గాంధీ గారు పిలుపునిస్తే.. ఫార్మా సిటీ పేరుతో పచ్చని పంట పొలాల నుంచి కిసాన్ హటావో అని పిలుపునిస్తున్నారు రేవంత్ రెడ్డి అని విరుచుకుపడ్డారు. రేవంత్ పాలన

2 లో

## ఇప్పుడే ఢిల్లీలో ల్యాండ్ అయ్యాను...

అప్పుడే హైదరాబాద్‌లో ప్రకంపనలు వచ్చాయి : కేటీఆర్

ఎక్స్ వేదికగా కేటీఆర్ చురక

అమృత్ టెండర్లపై కేంద్రమంత్రికి ఫిర్యాదు

చేసేందుకు ఢిల్లీకి కేటీఆర్

రేపు మనోహర్ లాల్ ఖట్టర్‌ను కలవనున్న కేటీఆర్



హైదరాబాద్/ నవంబర్11 :

"నేను ఇప్పుడే దేశ రాజధాని ఢిల్లీలో ల్యాండ్ అయ్యాను... కానీ అప్పుడే హైదరాబాద్‌లో ప్రకంపనలు వచ్చినట్లు విన్నాను... అప్పుడే వణికితే ఎలా?" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. అమృత్ టెండర్ల విషయంలో సీఎం అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆయన రేపు కేంద్రమంత్రిని కలిసి ఫిర్యాదు చేయనన్నారు. ఇప్పటికే ఆయన కేంద్రమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కు లేఖ రాశారు. ఇప్పుడు నేరుగా ఫిర్యాదు చేసేందుకు ఈరోజు ఢిల్లీకి వెళ్లారు.

వికారాబాద్ జిల్లా కలెక్టర్ మీద దాడి

2 లో

## జసీఆర్‌పీఎఫ్ క్యాంపుపై దాడి...

### 11 మంది కుకీ మిలిటెంట్ల కాల్చివేత



మణిపూర్, నవంబర్ 11: మణిపూర్‌లో ఇంఫాల్ వ్యాలీకి చెందిన మెయితీలు, కొండ ప్రాంతాల్లో నివసించే కుకీల మధ్య గత ఏడాది మే నుంచి జరుగుతున్న జాతుల ఘర్షణ, హింసాకాండలో 200 మందికి పైగా ప్రాణాలు

2 లో

## సమగ్ర కుటుంబ సర్వే తర్వాత ప్రభుత్వ పథకాలకు కోత విధిస్తారా?

హైదరాబాద్/ నవంబర్11 :

తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వే కొనసాగుతుంది. రాష్ట్రంలో కులాల లెక్క తేల్చుకోవటం కోసం నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వే పైన ప్రజలలో అనేక అను మానాలు ఉన్నాయి. ఈ సర్వేలో సేకరిస్తున్న వివరాలతో తమకు ప్రభుత్వం

2 లో



## తెలంగాణలో 13 మంది ఐఏఎస్ ల బదిలీ

### టూరిజం, కల్చరల్ కార్యదర్శిగా స్మితా సబర్వాల్

### జీహెచ్ఎంసీ కమిషనర్ గా ఇలంబర్తి

### ట్రాన్స్ కో సీఎండీగా కృష్ణ భాస్కర్

హైదరాబాద్/ నవంబర్11 :

తెలంగాణలో మరోసారి ఐఏఎస్‌లకు స్థానచలనం కలిగింది. రాష్ట్రంలో తాజాగా 13 మంది ఐఏఎస్ అధికా రులను బదిలీ చేశారు. పర్యాటక, సాంస్కృతిక శాఖ కార్యదర్శిగా స్మితా సబర్వాల్, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా శ్రీధర్, మహిళా శిశు

2 లో



# సీఎం రేవంత్ రెడ్డికి షాక్ ఇస్తున్న సమగ్ర కుటుంబ సర్వే

ఇంటింటి సర్వే ను ప్రారంభించడంతో వారు సర్వేను బహిష్కరిస్తున్నామని పేర్కొన్నారు.

ఇథనాల్ ఫ్యాక్టరీని ఎత్తివేస్తేనే సర్వేకు సహకరిస్తామని వెల్లడి

తమ గ్రామాలకు హాని కలిగించే ఇథనాల్ ఫ్యాక్టరీని ఎత్తివేస్తేనే తమ గ్రామంలో సర్వే నిర్వహించాలని వారు చెబుతున్నారు. ఇక ఈ మేరకు తీర్మానం కూడా చేసి అక్కడ అధికారులకు అందజేశారు. అధికారులు కూడా ఏమీ చేయలేక అక్కడనుండి వెళ్ళిపోయారు. ఇక రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామంలో తమ గ్రామానికి సరిహద్దులు నిర్ణయించడంతోపాటు ఓటరు జాబితా తేల్చే వరకు సమగ్ర కుటుంబ సర్వేకు సహకరించబోమని వారు తెలిపారు.

### గ్రామ సరిహద్దుల కోసం రాజన్న సిరిసిల్ల జిల్లాలో సర్వే బహిష్కరణ

గొల్లపల్లి గ్రామం నుంచి కొత్తగా ఏర్పడిన వెంకట్రావుపల్లి సరిహద్దులను మార్చి కొత్త సరిహద్దులతో గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చారని గ్రామస్తులకు తెలియకుండా అధికారులు తీసుకున్న ఈ నిర్ణయాన్ని తాము అంగీకరించేది లేదన్నారు. తమ గ్రామ సరిహద్దులను తేలిస్తేనే కుటుంబ సర్వేకు సహకరిస్తామని వారు పేర్కొన్నారు. మొత్తంగా రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాలలో ప్రజలు సమగ్ర కుటుంబ సర్వేను బహిష్కరించి రేవంత్ రెడ్డి ముందు కొత్త సమస్యలను పెడుతున్నారు.

# భారత దేశంలో అతి పొడవైన నాన్ స్టాప్ రైలు

నాన్ స్టాప్ రైలుగా పేరు తెచ్చుకుంది. ఎక్కడైతే బయలుదేరిందో తర్వాత స్టేషన్ చేరుకోవడానికి నాన్ స్టాప్‌గా 493 కిలీమీటర్లు ప్రయాణిస్తుంది. దేశంలో ఇదే తొలి రైలు. దీనిపేరు ముంబయి సెంట్రల్ - హపా దురంతో ఎక్స్ ప్రెస్. మహారాష్ట్ర రాజధాని ముంబయిలో ప్రతిరోజు రాత్రి 11.00 గంటలకు బయలుదేరి తెల్లవారుజామున 4.50 గంటలకు అహ్మదాబాద్ చేరుకుంటుంది. మధ్యలో కేవలం రెండు స్టేషన్లలోనే ఆగుతుంది. ముంబయి-హపా రైలు తర్వాత పుణె-హౌరా దురంతో ఎక్స్ ప్రెస్ కూడా అతి పొడవైన నాన్ స్టాప్ రైళ్ల జాబితాలోకెక్కింది. పుణెలో బయలుదేరిన తర్వాత నాన్ స్టాప్ గా 465 కిలోమీటర్లు ప్రయాణించి రాజస్థాన్ లోని కోటా స్టేషన్ లో ఆగుతుంది. ఇదే దాని తొలి స్టేషన్. %ఎబఎమ్ఖఙ్ శీ ష్ణుజూఖ అర్ ష్తవ శ్రీశీఅస్త్రవర్ అశీఅ-ర్శీజు్ తీఖఅఅ అఅ అఅఎఖు% అనంతపురంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న నరేంద్రమోడీ "అనంతపురంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న నరేంద్రమోడీ" ప్రపంచంలో నాలుగో స్థానంలో ప్రపంచంలో అతి పెద్ద రైల్వే నెట్ వర్క్ పరంగా నాలుగో స్థానంలో నిలిచిన భారతీయ రైల్వే రోజురోజుకు నూతన హంగులను సమకూర్చుకుంటోంది. డబుల్ లైన్స్ ఉన్నచోట, రద్దీ ఎక్కువగా ఉండే డివిజన్లలో మూడోలైను నిర్మాణ పనులు చేపడుతోంది. దేశవ్యాప్తంగా సిగ్నలింగ్ వ్యవస్థను ఆధునికీకరిస్తోంది. ఒడిసాలో కోరమాండల్ ప్రమాదానికి గురైన తర్వాత సిగ్నలింగ్ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. మరోసారి ఈ తరహా ప్రమాదం జరగకుండా ఉండాలనే ఉద్దేశంతో భారతీయ రైల్వే ఉంది.

# వికారాబాద్ ఫార్మాసిటీ ఘటనపై హరీష్ రావు ఫైర్

పిచ్చోడి చేతిలో రాయిలా తయారైందన్నారు. ఆ రాయి ఈరోజు ముఖ్యమంత్రి సొంత జిల్లా అయిన వికారాబాద్ రైతన్నల నెత్తిన పడిందన్నారు. అందుకే రైతులు రేవంత్ మీద ఉన్న కోపాన్ని జిల్లా కలెక్టర్, ప్రభుత్వ అధికారుల మీద చూపుతున్నారని తెలిపారు.

రేవంత్ చేస్తున్న అసమర్థ పాలనకు ఐఎఎస్ లు, ప్రభుత్వ అధికారులు ప్రజాగ్రహానికి గురవుతున్నారని తెలిపారు. ఫార్మా సిటీ కోసం కేసీఆర్ హైదరాబాద్‌కు దగ్గరగా కాలుష్యం లేకుండా జీరో వ్యర్థాలతో 15 వేల ఎకరాలు సేకరించి సిద్ధం చేసినట్లు తెలిపారు. పర్యావరణం, అటవీ సహా అన్ని రకాల అనుమతులు వచ్చిన దాన్ని పక్కన బెట్టి పచ్చటి పొలాల్లో ఫార్మా చిచ్చు బెడుతున్నారంటూ మండిపడ్డారు. జహీరాబాద్ న్యాల్కల్ మండలంలోనూ దాదాపు ఇదే పరిస్థితి ఉందన్నారు.

ఫార్మాసిటీ కోసం సేకరించిన భూమిని తన రియల్ ఎస్టేట్ దందా కోసం వినియోగించే కుట్రతో ఈ సమస్య మొదలైందన్నారు. "నీ మీద, నీ పాలన మీద తిరగబడని వర్గం ఏదైనా ఉందా రేవంత్ రెడ్డి.. ఇప్పటికైనా పిచ్చి పనులు మాని పరిపాలన మీద దృష్టి పెట్టాలని, పచ్చని పొలాల్లో ఫార్మా కంపెనీ ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి" అని హరీష్ రావు డిమాండ్ చేశారు.

వికారాబాద్ జిల్లా లగ్గిచర్లలో ఫార్మా విలేజ్‌పై అభిప్రాయ సేకరణ తీవ్ర ఉద్రిక్తంగా మారింది. కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై మహిళా రైతు చేయిచేసుకుంది. వెనుక నుంచి కలెక్టర్ భుజంపై కొట్టడం కలకలం రేపింది. ఫార్మా విలేజ్‌కు వ్యతిరేకంగా రైతులు ఆందోళనకు దిగారు. కలెక్టర్ అధికారుల కార్లపై రాళ్లు రువ్వారు. రైతుల దాడిలో మూడు వాహనాలు ధ్వంసమయ్యాయి.

# సమగ్ర కుటుంబ సర్వే తర్వాత ప్రభుత్వ పథకాలకు కోత విధిస్తారా?

అందించే సంక్షేమ పథకాలకు కోత పడే అవకాశం ఉందని, చాలా చోట్ల ప్రజలలో ఆందోళన వ్యక్తం అవుతుంది.

సమగ్ర కుటుంబ సర్వేపై అనుమానాలు... క్లారిటీ ఇచ్చిన మంత్రి పొన్నం

ఈ క్రమంలో ప్రజలకు అనుమాన నివృత్తిని కలిగించేలా మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ సమగ్ర కుటుంబ సర్వే పైన క్లారిటీ ఇచ్చారు.సమగ్ర కుటుంబ సర్వే అమలుతీరును పరిశీలిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ సర్వే కారణంగా సంక్షేమ పథకాలకు ఎటువంటి కోత ఉండదని వెల్లడించారు. ఈ సర్వేలో ఇచ్చిన వ్యక్తిగత వివరాలను గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు.

అసమానతలు తొలగించే సర్వే

సమాజంలో ఉన్న అసమానతలను తొలగించేందుకు ఈ సర్వే ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ప్రజలు ఎటువంటి అనుమానాలు, ఆందోళనలు లేకుండా సర్వే కోసం వస్తున్న గణకులకు సహకరించి పూర్తి వివరాలు ఇవ్వాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. సమగ్ర కుటుంబ సర్వే రాష్ట్రంలోనే చారిత్రాత్మక ఘట్టమని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ సర్వేలో అన్ని వర్గాల ప్రజలతో పాటు రాజకీయ పార్టీల నాయకులు కూడా భాగస్వాములు కావాలని ఆయన సూచించారు.

ప్రభుత్వ పథకాలలో కోత.. క్లారిటీ ఇచ్చిన డిప్యూటీ సీఎం

ఇక ఇదే విషయాన్ని ఇప్పటికే తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కూడా వెల్లడించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేతో ప్రభుత్వ పథకాలలో కోత విధించబోమని, ప్రజలలో ఉండే అపోహలను తొలగించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన ఇటీవల జిల్లా కలెక్టర్లకు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో వెల్లడించారు.

ప్రజల అపోహలు తొలగించే ప్రయత్నం

ప్రజలకు ఉన్న అనుమానాలను తొలగించి వారికి పూర్తిగా భరోసా కల్పిస్తూ సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించాలని ఆయన సూచించారు. మొత్తంగా ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వే విషయంలో చోటు చేసుకున్న అనేక అనుమానాలతో మంత్రులు దీనిపైన క్లారిటీ ఇస్తున్నారు. ప్రజల అపోహలు తొలగించే ప్రయత్నం చేస్తున్నారు.

# ఇప్పుడే ఢిల్లీలో ల్యాండ్ అయ్యాను...

విషయమై స్పందించిన కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో రైతులు ఏకంగా జిల్లా కలెక్టర్ మీదనే తిరగబడ్డారని, సీఎం మూర?త్వం వల్ల అధికారులు దెబ్బలు తినాల్సి రావడం దురదృష్టకరమని ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఇది రాష్ట్రంలో పరిపాలనా వైఫల్యం, శాంతిభద్రతల వైఫల్యానికి తాజా ఉదాహరణ అని పేర్కొన్నారు. నిజానికి రేవంత్ రెడ్డి దురాశ వల్ల, అవగాహనారాహిత్యం వల్లనే ఈ దుస్థితి దాపురించిందని విమర్శించారు.

భూసేకరణ పూర్తయి... అన్ని అనుమతులు వచ్చి, ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఫార్మా సిటీని రద్దు చేసి, రాష్ట్రంలో పది చోట్ల ఫార్మా క్లస్టర్లు పెట్టాలనే తుగ్లక్ అలోచన వల్లనే ఇంత అలజడి చెలరేగిందన్నారు. ఫార్మా సిటీ కోసం సేకరించిన భూములు అమ్ముకొని సొమ్ము చేసుకుందామన్న రేవంత్ కుత్సిత బుద్ధి వల్ల ఇప్పుడు... ఇక్కడ ఫార్మా సిటీ భవితవ్యం ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు.

కొడంగల్‌లో అన్నదాతల భూములు గుంజుకునే కుట్ర మొదలైందన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తి, ఆగ్రహం, చాలాచోట్ల కట్టలు తెంచుకుంటోందని, అది ఈ అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని త్వరలోనే భూస్థాపితం చేయనుందన్నారు.

# తెలంగాణలో 13 మంది ఐఏఎస్ ల బదిలీ

సంక్షేమ శాఖ కార్యదర్శిగా అనితా రామచంద్రన్, జీహెచ్ఎంసీ కమిషనర్ గా ఇలంబర్తి, ట్రాన్స్ కో సీఎండీగా కృష్ణ భాస్కర్, రవాణా శాఖ కమిషనర్ గా సురేంద్ర మోహన్ ను నియమించారు.

ఆరోగ్యశ్రీ సీఈవోగా శివశంకర్, పంచాయతీరాజ్ డైరెక్టర్ గా సృజన, ఆయుష్ డైరెక్టర్ గా చిట్టెం లక్ష్మి, ఇంటర్ విద్య డైరెక్టర్ గా కృష్ణ ఆదిత్య, కార్మిక శాఖ కమిషనర్ గా సంజయ్ కుమార్, సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శిగా గౌరవ్ ఉప్పల్, ఆబ్కారీ శాఖ డైరెక్టర్ గా హరికిరణ్ లను నియమిస్తూ నేడు సీఎస్ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు.

# సీఆర్‌పీఎఫ్ క్యాంపుపై దాడి...

కోల్పోగా, వేలాది మంది నిరాశ్రయులయ్యారు.

ఇంఫాల్: మణిపూర్ లో కుకీ మిలిటెంట్లు తెగబడ్డారు. జిరిబామ్ జిల్లాలోని సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ సోమవారంనాడు దాడికి పాల్పడ్డారు. వెంటనే అప్రమత్తమైన సీఆర్‌పీఎఫ్, అసోం రైఫిల్స్ బలగాలు ఎదురుకాల్పులకు దిగడంతో ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఈ ఎన్‌కౌంటర్‌లో 11 మంది కుకీ మిలిటెంట్లు హతమయ్యారు. ఒక సీఆర్‌పీఎఫ్ జవాను గాయపడటంతో హుటాహుటిని ఆసుపత్రికి తరలించారు. మణిపూర్‌లో ఇంఫాల్ వ్యాలీకి చెందిన మెయితీలు, కొండ ప్రాంతాల్లో నివసించే కుకీల మధ్య గత ఏడాది మే నుంచి జరుగుతున్న జాతుల ఘర్షణ, హింసాకాండలో 200 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, వేలాది మంది నిరాశ్రయులయ్యారు.

### రైతులపై మిలిటెంట్ల కాల్పులు..

కాగా, సోమవారం ఉదయం మణిపూర్‌లోని ఇంఫాల్ ఈస్ట్ జిల్లాలో పొలాల్లో పనిచేస్తున్న రైతుపై సమీపంలోని హిల్‌టాప్ పొజిషన్ నుంచి మిలిటెంట్లు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో రైతు గాయపడ్డాడు. వెంటనే అక్కడకు చేరుకున్న భద్రతా బలగాలు ఎదురుకాల్పులు జరిపారు. కొద్దిసేపు ఇరువైపులా కాల్పులు కొనసాగాయి. గాయపడిన రైతును సమీపంలోని పీహెచ్‌సీకి తరలించారు. ప్రస్తుతం అతను ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు.

కొండ ప్రాంతాల నుంచి రైతులపై మిలిటెంట్లు కాల్పులు జరపడం వరుసగా ఇది మూడోరోజు. గత శనివారంనాడు బిష్ణుపూర్ జిల్లాలో పొలం పనులు చేసుకుంటున్న ఒక మహిళపై మిలిటెంట్లు చురాచాంద్‌పూర్ జిల్లా కొండ ప్రాంతాల నుంచి కాల్పులు జరపడంపై ఆమె మరణించింది. ఆదివారంనాడు కూడా ఇంఫాల్ ఈస్ట్ జిల్లాలోని సనసబి, సబున్కోక్ ఖునౌ, తంనపోక్పిలో ఇదే తరహా దాడులు జరిగాయి.

# వికారాబాద్ కలెక్టర్ పై మహిళ దాడి, అధికారుల కార్లు ధ్వంసం.. హై టెన్షన్!

హైదరాబాద్/ నవంబర్11 :

వికారాబాద్ జిల్లాలో ఫార్మా విలేజ్ పై అభిప్రాయ సేకరణ హై టెన్షన్ క్రియేట్ చేసింది. వికారాబాద్ జిల్లాలోని లగ్గిచర్లలో ఫార్మా విలేజ్ పై ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్ళిన కలెక్టర్ ప్రతీక్ జైన్ పై మహిళా రైతు చెయ్యి చేసుకున్న ఘటన ఇప్పుడు రాష్ట్రంలో సంచలనంగా మారింది. ఫార్మా విలేజ్ కోసం భూసేకరణ ఫార్మా విలేజ్ కు సంబంధించి వికారాబాద్ జిల్లాలో కొడంగల్ నియోజకవర్గంలో లగ్గిచర్ల, పోలేపల్లి, హకీం పేట మూడు గ్రామాల్లో ఫార్మా విలేజ్ ను ఏర్పాటు చేయటం కోసం మూడు వేల ఎకరాల సేకరణ కోసం అధికారులు కసరత్తు చేస్తున్నారు .ఈ క్రమంలో చాలామంది రైతులు భూములను స్వచ్ఛందంగా ఇచ్చేశారు. లగ్గిచర్ల గ్రామంలో ప్రజాభిప్రాయ సేకరణ రసాభాస అయితే లగ్గిచర్ల గ్రామంలో రైతుల నుండి భూములను సేకరించటం కోసం రెండు కిలో మీటర్ల దూరంలో తాత్కాలిక సభను నిర్వహించటం కోసం ప్రయత్నం చేశారు. అయితే ఇది గ్రామానికి దూరంగా ఉండటం కారణంగా రైతులు, గ్రామస్తులు ఈ సభపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇక ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, రెవెన్యూ అధికారులు, పోలీసులు గ్రామానికి వచ్చి ప్రజాభిప్రాయ సేకరణకు ప్రయత్నించగా ఒక్కసారిగా ఆందోళన మొదలైంది. కలెక్టర్ పై దాడి చేసిన మహిళ.. ఉద్రిక్తత ఈ క్రమంలో ఒక్కసారిగా ఒక మహిళ రైతు కలెక్టర్ ప్రతీక్ జైన్ వెనుక నుండి వచ్చి భుజం మీద కొట్టారు. దీంతో అక్కడ ఆయన ఒక్కసారిగా ముందుకు తూలారు. ఈ క్రమంలో అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. గ్రామస్తులకు, అధికారులకు మధ్య వాగ్వాదం కాస్త తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది.



దీంతో గ్రామస్తులు కూడా ఆందోళన తీవ్రతరం చేశారు. రాళ్ళు, కర్రలతో రెచ్చిపోయారు. అధికారులకు చెందిన మూడు కార్లు ధ్వంసం చేశారు. రాళ్ళ దాడిలో గాయపడిన కుడా ప్రత్యేక అధికారి దీంతో పోలీసులు అక్కడ ఉద్రిక్త పరిస్థితి నేపథ్యంలో కలెక్టర్ ను అక్కడి నుండి సురక్షిత ప్రాంతానికి తరలించారు. ఈ రాళ్ళ దాడిలో కుడా ప్రత్యేక అధికారి వెంకటరెడ్డికి రాళ్ళు తగలటంతో గాయాలయ్యాయి. ఆయన అక్కడ నుండి పరుగులు పెట్టారు. ప్రస్తుతం ఇంకా పరిస్థితి ఉద్రిక్తంగానే ఉంది. ఫార్మా విలేజ్ పై ప్రజలలో ఆందోళన వికారాబాద్ లో ఫార్మా సెజ్ ఏర్పాటు చెయ్యాలని ప్రభుత్వం సంకల్పించింది. అయితే ఫార్మా సెజ్ ఏర్పాటుతో తమకు నష్టం జరుగుతుందని, తమ భూముల సారం కోల్పోతామని, తమ జీవనాధారం కోల్పోతామని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ప్రజల్లో ఉన్న భయాన్ని తొలగించేందుకు ఈరోజు ప్రజాభిప్రాయసేకరణ చేపట్టారు అధికారులు. ఈ క్రమంలోనే వికారాబాద్ లో ఉద్రిక్తత చోటు చేసుకుంది.

### గ్రూప్-3 అభ్యర్థులకు వెబ్ సైట్ లో హాల్ టికెట్లు..

హైదరాబాద్/ నవంబర్11 :

టీజీపీఎస్సీ గ్రూప్-3 పరీక్షలకు సంబంధించి కీలక ప్రకటన చేసింది. నవంబర్ 17,18 తేదీల్లో జరగనున్న గ్రూప్-3 పరీక్షలకు సంబంధించి హాల్ టికెట్లను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వెబ్ సైట్ లో హాల్ టికెట్లను అందుబాటులోకి తెచ్చినట్లు వెల్లడించింది. అభ్యర్థుల అధికారిక వెబ్ సైట్ కు వెళ్లి హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవచ్చని పేర్కొంది. హాల్ టికెట్ డౌన్ లోడ్ సమయంలో ఏదైనా సమస్య వస్తే టీజీపీఎస్సీ అధికారులను సంప్రదించాలని కోరింది. తెలంగాణలో 1,380 గ్రూప్-3 పోస్టులకు నోటిఫికేషన్ వచ్చింది. ఉద్యోగాల కోసం రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 5,36,477 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. గ్రూప్-3 పరీక్షలు నవంబర్17, 18 తేదీల్లో నిర్వహించనున్నారు. మూడు పేపర్లుగా పరీక్ష జరపనున్నారు. నవంబర్ 17న రెండు పేపర్లు, నవంబర్ 18న ఒక పేపర్ నిర్వహించనున్నారు. మొదటి రోజు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, రెండో పేపర్ మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహిస్తారు. రెండో రోజు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల మూడో పేపర్ నిర్వహిస్తారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# యువత స్వయం, ఉపాధి వైపు దృష్టి సారించాలి

## - నూతన ఇటుక బట్టికి భూమి పూజ
## - ఖిల్లా ఘనపూర్ మాజీ ఎంపీపీ కృష్ణ



వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:పెద్దమందడి మండలం స్కూల్ తాండ గ్రామపంచాయతీ పరిధిలో బి అర్ ఎస్ పార్టీ నాయకుడు కృష్ణా నాయక్ గారి నూతన ఇటుక పెళ్ల బట్టికి ఖిల్లా ఘణపురం మాజీ ఎంపీపీ కృష్ణ నాయక్ హాజరై భూమి పూజ చేయడం జరిగింది. మాజీ ఎంపీపీ కృష్ణ నాయక్ మాట్లాడుతూ, యువత స్వయం, ఉపాధి అవకాశాలు సృష్టించుకోని, కష్టపడి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దమందడి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వేణు యాదవ్, వెలటూర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మల్లక్ సురేష్, మాజీ ఎంపీపీ ఏ.దయాకర్, పెద్దమందడి మండ మాజీ సర్పంచులు పీన్య నాయక్, శీను నాయక్, నరేష్ నాయక్, వెలటూర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంబ యాదయ్య, చీకరు చెట్టు తండా, నాయకులు రమేష్ నాయక్, అనకాపల్లి తండా వెంకటేష్ నాయక్, మంగరాయి వెంకటేష్( రిపోర్టర్), స్కూల్ తండా నాయకులు గోపాల్ నాయక్, సేవ్య నాయక్, వెంకటేష్ నాయక్, రాజు నాయక్, మరియు తాండ ప్రజలు ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సింగిల్ విండో అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి



వనపర్ జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు: వనపర్తి జిల్లా పెద్దమందడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ప్రారంభించారు. సోమవారం మదిగట్ల, గట్ల ఖానాపూర్ గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. రైతులు ఇలాంటి అపోహలు లేకుండా తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో విక్రయించుకోవాలని, రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి సింగిల్ విండో మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, సింగిల్ విండో డైరెక్టర్లు వెంకటేశ్వర్ రెడ్డి, నరేష్, రామ్ సింగ్ మరియు ఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, బుచ్చిలింగం, బాల్ రెడ్డి , సుదర్శన్ , లక్ష్మారెడ్డి , కురుమూర్తి మరియు రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 11 తెలంగాణ ముచ్చట్లు : భారతరత్న పురస్కార గ్రహీత, కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రి అబ్దుల్ కలాం ఆజాద్ 136వ జయంతి వేడుకలను జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరం లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ విద్యా వ్యవస్థను తీర్చిదిద్దిన వ్యక్తి, పరిపాలన దక్షకుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని అన్నారు. 11 ఏళ్లు విద్యాశాఖ మంత్రిగా ఆజాద్ ఎనలేని సేవలు అందించి, జాతీయ విద్యా విధానం అమలు చేశారన్నారు. ఆయన చేసిన సేవలకు గుర్తింపు కానీ ఏటా 11వ తేదీన జాతీయ విద్య దినోత్సవం నిర్వహిస్తున్నట్లు వివరించారు. స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న మైనార్టీ వర్గాల్లో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ అగ్రస్థానంలో నిలుస్తారన్నారు. రచయితగా, కవిగా, తత్వవేత్తగా, విద్యావేత్తగా మరియు రాజకీయవేత్తగా అనేక సేవలందించారన్నారు. ఆజాద్ మైనార్టీ అభ్యున్నతికి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన,జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి సంజీవరావు,జిల్లా అధికారులు, మైనార్టీ సంఘ నాయకులు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రామప్పలో కార్తీక దీపోత్సవం

## - మహిళలకు ప్రమిదలు, వత్తులు, పసుపు, కుంకుమ బహుకరణ

వెంకటాపూర్ నవంబర్ 11 తెలంగాణ ముచ్చట్లు : కార్తీక మాసాన్ని పురస్కరించుకుని రామప్ప రామలింగేశ్వర స్వామి దేవాలయం ముందు కార్తీక మాస దీపోత్సవాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ ఆవరణంలోని శివలింగం వద్ద స్థానిక మహిళలు పెద్ద ఎత్తున దీపాలు వెలిగించారు. అనంతరం మహిళలకు దీపపు ప్రమిదలు, నూనె వత్తులు అందజేశారు. స్వామివారి ప్రసాదంగా పసుపు కుంకుమలతో పాటు తాంబూలం జాకెట్ ముక్కలు గాజులు భక్తులకు అందజేశారు.

# అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం పూర్వజన్మ సుకృతం

## -అన్నదానం ప్రారంభ కార్యక్రమంలోడీసీసీబీ డైరెక్టర్, కామేపల్లి మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్





ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు: ఎంతో దీక్షతో, నిష్టతో అయ్యప్ప దీక్ష చేపట్టిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం పూర్వజన్మ సుకృతమని ఎంతో నిష్టతో, అన్ని దీక్షలు కంటే అయ్యప్ప దీక్ష చాలా కఠినమని డీసీసీబీ డైరెక్టర్, కామేపల్లి మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు. సోమవారం నాడు కామేపల్లి లో ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా అయ్యప్ప స్వాములకు మంద్రు పుల్లయ్య స్వామి ఆధ్వర్యంలో జరిగిన నిత్య అన్నదాన కార్యక్రమ%శీ% లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్లి బాబు యాదవ్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు మల్లి బాబు యాదవ్ ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ దైవ సంకల్పం లేనిది మానవుడు వల్ల ఏమి జరగదని, ఎవరి ద్వారానో ఏదో ఒక రూపంలో పుణ్య కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వాహకులైన 32వ పడి గురుస్వామి మంద్రు పుల్లయ్య స్వామి ని మల్లి బాబు యాదవ్ తో పాటు అయ్యప్ప స్వాములు ఘనంగా సత్కరించారు. మకర జ్యోతి స్వరూపమైన అయ్యప్ప ఆశీస్సులుతో గ్రామాలు పాడిపంటలతో పచ్చగా కళకళలాడాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మం రమేష్, మురళి రామారావు హనుమంతు బిక్షం,శీలం పుల్లయ్య కొర్ర రాములు అర్జున్, చిన్న అభిరాం నాగరాజు, చరణ్ మరియు తదితర అయ్యప్ప స్వాములు భారీ ఎత్తున పాల్గొన్నారు

# వాసవి క్లబ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా గవర్నర్ గా కొత్త

## పలువురి ప్రముఖుల అభినందనలు






ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు: ఖమ్మంకు చెందిన ప్రముఖ సీనియర్ న్యాయవాది, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొత్త వెంకటేశ్వరరావు ఇంటర్నేషనల్ 106 ఏ వాసవి క్లబ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా గవర్నర్ గా ఎన్నికయ్యారు. సోమవారం స్థానిక వాసవి గార్డెన్ లో వాసవి క్లబ్ కమిటీ సమావేశమై ఉమ్మడి ఖమ్మం జిల్లా గవర్నర్ కు ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికల్లో కొత్త వెంకటేశ్వరరావు ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల అధికారిగా కడవెండి శ్రీనివాసరావు, అసిస్టెంట్ ఎన్నికల అధికారిగా రేగూరి హనుమంతరావు, గుమ్మడవల్లి శ్రీనివాసరావులు వ్యవహరించారు. వెంకటేశ్వరరావు నామినేషన్ పరిశీలించి అతనిని ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ 106 ఏ ఉమ్మడి ఖమ్మం జిల్లా గవర్నర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఎన్నికల అనంతరం ఎన్నికల అధికారులు కొత్తాకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాసవి క్లబ్ సభ్యులు పసుమర్తి రామమోహన్, జి దివాకర్ గుప్తా, వెచ్చ హరిబాబు, ఆత్మకూరి వెంకట్రామారావు, బోళ్ల రాధాకృష్ణ, మాసెట్టి వరప్రసాద్, ఆకుల సంతోష్, బచ్చు మురళి, గార్లపాటి సంతోష్, నేలకొండపల్లి వాసవి క్లబ్ ప్రెసిడెంట్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. కొత్త వెంకటేశ్వరరావు నియామకం పట్ల పలువురు ప్రముఖులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

# కేంద్ర సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందించాలి

## -నిరుపేదల అభ్యున్నతికి అధికారులు కృషి చేయాలి
## -కేంద్ర హోం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
## -ములుగు జిల్లాలో పర్యటించిన బండి సంజయ్

ములుగు,తెలంగాణ ముచ్చట్లు : మారుమూల వెనకబడిన ప్రాంతాల నిరుపేదల అభ్యున్నతికి అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని, 2028 సంవత్సరం నాటికి ఆర్థిక ప్రగతిలో భారత్ మూడో స్థానంలో ఉండే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని కేంద్ర హోం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం ములుగు జిల్లా పర్యటన లో భాగంగా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో కేంద్ర హోం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, ఎస్పి శబరిష్, ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీఓ ఎన్. వెంకటేష్లు పూల మొక్కలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం కేంద్ర హోం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. అక్కడ నుండి బయలుదేరి కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంత్రి బండి సంజయ్ కుమార్ సంపూర్ణత అభియాన్ కార్యక్రమంపై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ దివాకర ములుగు జిల్లా సమగ్ర అభివృద్ధి పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. జిల్లాలో కేంద్ర ప్రభుత్వం ద్వారా జరుగుతున్న అభివృద్ధిని వివరించి సమ్మక్క సారక్క ట్రైబల్ యూనివర్సిటీ, రామప్ప గురించి వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జిల్లాలో ఉన్న వెనుకబడిన మండలం కన్నాయిగూడెంలో నీతి సూచికలను జూలై నుంచి సెప్టెంబర్ వరకు జరిగిన సంపూర్ణత అభియన్ గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. నీతి అయోగ్ జిల్లాలో సూచించిన ఆరు ఇండికేటర్లను, మండలంలో సూచించిన ఇండికేటర్ లను పురోగతి వాటి అమలులో ఎదురవుతున్న సమస్యల గురించి అధికారులకు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. దేశ సమగ్ర అభివృద్ధి కోసం సంక్షేమ ఫలాలు అందరికీ అందించాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. 2018 సంవత్సరంలో భారతదేశం ఆర్థిక ప్రగతిలో 11వ స్థానంలో ఉండేదని ప్రస్తుతం ఐదవ స్థానానికి చేరిందని, 2028 సంవత్సరానికి మూడవ స్థానానికి తీసుకురావాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని, దానిలో భాగంగానే దేశవ్యాప్తంగా నీతి ఆయోగ్ ద్వారాసంపూర్ణత అభియాన్ కార్యక్రమానికి చేపట్టడం జరిగిందని తెలిపారు. దేశంలోని వెనుకబడిన ప్రాంతాలలో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం తీసుకురావడం జరిగిందని తెలిపారు. సంపూర్ణత అభియాన్లో భాగంగా ముఖ్యంగా వెనుకబడ్డ ప్రాంతాలలో కనీస అవసరాలు విద్య, వైద్యం, ఆరోగ్యం, పారిశుద్ధ్యం అంశాలలో అభివృద్ధికి మొదటగా 2018 సంవత్సరంలో దేశవ్యాప్తంగా 112 జిల్లాలను ప్రామాణికంగా తీసుకొని అమలు చేయడం జరిగినదని తెలిపారు. తదుపరి 2023 సంవత్సరంలో దేశవ్యాప్తంగా 500 ప్రత్యేక బ్లాక్ లను గుర్తించి ఆ ప్రాంతాలలో సంపూర్ణత అభియాన్ కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో 10 బ్లాక్ లను ఎంచుకోవడం జరిగిందన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు TELTEL12273 తెలుగు దిన పత్రిక

మంగళవారం 12-11-2024

వరంగల్



# అట్టడుగు వర్గాల ప్రయోజనాలకు ఆటంకంగా బీఆర్ఎస్

**- బీఆర్ఎస్ వైఖరిని బీసీ సంఘాలు నిలదీయాలని సీతక్క పిలుపు - బీజేపీ బీ టీంగా కేసీఆర్ అండ్ కో - అందుకే ప్రజా ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం - ధర్నా చౌక్ ఎత్తేసిన వాళ్లే ధర్నాలకు దిగుతున్నారు - అప్పుడు అణచి వేత..ఇప్పుడు అవాస్తవాలు - ఎంత ఉప్పు తింటే అంత దూప - బీఆర్ఎస్ చేసిన అప్పులూ వడ్డీలకే రూ. 54 వేల కోట్లు - సామాజిక న్యాయాన్ని, లౌకిక వాదాన్ని నిలబెట్టేందుకే ఎన్నికల ప్రచారం -బీఆర్ఎస్ పై మంత్రి సీతక్క ఫైర్**



హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు: బీఆర్ఎస్ తప్పుడు ప్రచారంపై పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసారు. అట్టడుగు వర్గాల ప్రయోజనాలకు ఆటంకంగా బీఆర్ఎస్ మారిందని, అందుకే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు బీఆర్ఎస్ అడ్డుపడుతుందని ఫైర్ అయ్యారు. సోమవారం నాడు సచివాలయంలో తనను కలసిన మీడియా ప్రతినిధులతో మంత్రి సీతక్క మాట్లాడారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలు, మహారాష్ట్ర ఎన్నికలు, కుల గణన వంటి అంశాలను ప్రస్తావించారు. కుల గణన కోసం వచ్చే అధికారులను నిలదీయాలని కేటీఆర్ పిలుపు ఇవ్వడాన్ని మంత్రి సీతక్క తప్పుబట్టారు. కులగణనను అడ్డుకునేలా వ్యవహరిస్తున్న బీఆర్ఎస్ ను బీసీ సంఘాలు నిలదీయాలని విజ్ఞప్తి చేసారు. కులగణనకు అడ్డుపడుతున్న బీఆర్ఎస్ వైఖరిని కుల అన్ని కుల సంఘాలు ఎండగట్టాలని కోరారు. కుల గణనను అడ్డుకుంటే బీసీ ద్రోహిగా బీఆర్ఎస్ మిగిలిపోవడం ఖాయమని హెచ్చరించారు. విదేశాల నుంచి రప్పించి మరీ బీఆర్ఎస్ కుటుంబ సర్వే చేసి ప్రజలకు నయా పైసా ప్రయోజనం చేయలేదన్నారు. సామాజిక వర్గాల వారిగా జనాభా లెక్క తేలితేనే సంక్షేమ వాటా సాధ్యమవుతుందన్నారు. తాము చేపట్టిన ఇంటింగి సమగ్ర సర్వేను బహిష్కరించడం అంటే తమ హక్కులను, అభివృద్దిని వదులుకోవడమే అవుతుందన్నారు సీతక్క. మేమెంతో.. మాకంత అన్న నినాదం నిజం కావాంటే సమగ్ర సర్వేలో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. క్లబ్బులు, పబ్బులు బంద్ అయ్యాక కొందరు నేతలు అరాచకంగా తయారయ్యారని, విజ్ఞత లేకుండా ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని సీతక్క మండిపడ్డారు. బీఆర్ఎస్ చెప్పుడు మాటలు నమ్మకుండా గత పదేండ్లలో జరిగిన నష్టాన్ని ప్రజలు గ్రహించాలని కోరారు. బీఆర్ఎస్ హయాంలో ఎన్ని ఉద్యోగాలు వచ్చాయి..ఎంత రుణ మాఫీ జరిగిందో ఆలోచించాలన్నారు. అట్టడుగు వర్గాలకు అందబోయే ప్రయోజనాలను అడ్డుకునేందుకే బీఆర్ఎస్ ఇంటింటి సర్వే ను వ్యతిరేకిస్తుందని సీతక్క చెప్పారు. ఒక్క కేసీఆర్ కుటుంభానికి తప్ప ఏవరికీ లబ్ది జరగకూడదనే ఉద్దేశంతోనే ఇంటింటి సర్వేను బీఆర్ఎస్ అడ్డుకుంటుందని సీతక్క మండిపడ్డారు. ఇంటింటి సర్వే వద్దనుకుంటే ఎవరికి నష్టమో ప్రజలు ఆలోచించుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. మహారాష్ట్రలో బీజేపీకి లబ్ది చేకూర్చేందుకు బీఆర్ఎస్ కుట్ర పూరితంగా వ్యవహరిస్తోందని ఫైర్ అయ్యారు. కేసులు నుంచి తప్పించుకునేందుకు బీజేపీకి బీ టీం గా బీఆర్ఎస్ పనిచేస్తోందన్నారు. మహారాష్ట్ర ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి నుంచి పక్కా ప్రణాళికతో బీఆర్ఎస్ విష ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. అందులో భాగంగానే పదే పదే తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజా ప్రభుత్వంపై విషం చిమ్ముతోందని పేర్కొన్నారు. అత్యవసర సమయాల్లో చేతిలో చిల్లి గవ్వ లేకున్నా మహిళలు ఉచిత ప్రయాణాలు చేస్తున్నారని మంత్రి సీతక్క గుర్తు చేసారు. ఉచిత రవాణ పథకంపై దుష్ప్రచారం చేస్తూ.. ఆటో డ్రైవర్లను ఉసి గొల్పి ధర్నాలు చేయిస్తుందని తెలిపారు. ఓలా, ఉబర్ క్యాబ్లు, బైక్ టాక్సిలకు ప్రగతి భవన్ లో పచ్చా జెండాలు ఊపి ప్రారంబించినప్పుడు ఆటో డ్రైవర్లు గుర్తుకు రాలేదా అని కేటీఆర్ ను ప్రశ్నించారు. కోట్లాదిమంది మహిళలకు అన్యాయం చేసేలా బీఆర్ఎస్ కుట్రలుల పన్నుతోందని ఫైర్ అయ్యారు. తమ హయాంలో రూ. లక్ష రూపాయలు కూడా పంట రుణమాఫీ చేయని బీఆర్ఎస్ ఇప్పుడు రైతులపై ప్రేమ కురిపించడం విడ్డూరంగా ఉందని మంత్రి సీతక్క ఎద్దేవ చేసారు. బీఆర్ఎస్ హాయంలో 20 లక్షల మంది రైతులకు పైసా రుణమాఫీ కాలేదని గుర్తు చేసారు. విడతల వారిగా చేసిన రుణ మాఫీ వడ్డీలకు కూడా సరిపోలేదన్నారు. కానీ కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం..కేవలం 27 రోజుల్లోనే 18 వేల కోట్ల పంట రుణాలను మాఫీ చేసిందన్నారు మంత్రి సీతక్క. గత ప్రభుత్వం రుణ మాఫీ చేయకపోవడంతో ఎంతో మంది రైతులను బ్యాంకులు బ్లాక్ లిస్టు లో చేర్చడం, పలు సాంకేతిక సమస్యల కారణంగా మిగిలిన రైతులకు రుణ మాఫీ ఆలస్యమవుతోందన్నారు. అయితే ఏక కాలంలో తాము పంట రుణ మాఫీ చేస్తుంటే బీఆర్ఎస్ సహించలేక అవాస్తవాలు ప్రచారం చేస్తుందన్నారు మంత్రి సీతక్క. తెలంగాణ లో ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి ఎన్నో సంక్షేమ పథకాలు అమలవుతున్నట్లు సీతక్క తెలిపారు. సామాన్యుల గృహాలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలన్న ఆలోచన బీఆర్ఎస్ చేయలేదని, తాము మాత్రం 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు చెప్పారు. మహిళలకు వేల కోట్ల వడ్డీ లేని రుణాలు మంజూరు చేస్తూ.. వారిని ఆర్దికతంగా బలోపేతం చేస్తున్నామన్నారు. మహిళలకు బీఆర్ఎస్ ఎగ్గోట్టిన వడ్డీలను సైతం తాము బ్యాంకులకు చెల్లించినట్లు గుర్తు చేసారు. బీఆర్ఎస్, దాని మిత్రపక్షం బీజేపీలు కలిసి రూ. 400 ఉన్న గ్యాస్ సిలిండర్ ధరను రూ.1200 కి పెంచగా..తమ ప్రభుత్వం పేదల వంటింటి భారాన్ని తగ్గించేందుకు రూ. 500 కే సిలిండర్ అందిస్తున్నామన్నారు. పదేళ్లలో లక్ష ఉద్యోగాలు సైతం బీఆర్ఎస్ ఇవ్వకపోతే..తాము కేవలం ఆరు మాసాల్లోనే 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసినట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. ఐదేల్ల కాలం కోసం ప్రజలు తమను ఎన్నుకున్నారని, ఈ ఐదేల్లలో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. గూడు లేని పేదలకు కాంగ్రెస్ గత ప్రభుత్వాలు లక్షల ఇండ్లు ఇచ్చాయని అదే తరహాలో ఇప్పుడు కూడా రూ. 5 లక్షలతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తుందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు అణచివేత..విపక్షంలో ఉన్నప్పుడు అవస్తవాలు చెప్పడమే బీఆర్ఎస్ నైజమని మంత్రి సీతక్క ఫైర్ అయ్యారు. ఎంత ఉప్పు తింటే అంత దూప అన్నట్టుగా.. గత ప్రభుత్వం చేసిన రూ. 7 లక్షల కోట్ల అప్పులకు ఇప్పటికే రూ. 54 వేల కోట్లు చెల్లించాల్సి వచ్చిందన్నారు. బీఆర్ఎస్ ఎన్నో హామీలిచ్చి మోసం చేసిందని సీతక్క గుర్తు చేసారు. దళితున్ని సీఎం చేయలేదు...దళితులకు మూడెకరలా భూమి పంపిణి చేయకుండా..సోషల్ మీడియా వేదికగా బీఆర్ఎస్ తెలంగాణ మీద విషం చిమ్ముతోందన్నారు. అసత్య ప్రచారం చేసే విపక్షం ఉండటం తెలంగాణ దౌర్భాగ్యమన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ ట్విట్టర్ టిల్లుగా వ్యవహరిస్తున్నారని, వాస్తవాలు తెలుసుకోకుండా పోస్టులు పెడుతూ మాజీ మంత్రి హరీష్ రావు గౌరవం పొగొట్టుకుంటున్నారని సీతక్క ఎద్దేవ చేసారు. బీఆర్ఎస్ హయాంలో తాలు, తరుగు పేరుతో రైతులను నిండా ముంచిన మిల్లర్ల పట్ల తాము కఠినంగా వ్యవహరిస్తుంటే...మిల్లర్లతో కుమ్మక్కైన బీఆర్ఎస్ రాష్ట్రంలో అలజడి సృష్టించే ప్రయత్నాలు చేస్తుందని సీతక్క మండి పడ్డారు. ధర్నా చౌక్ లు ఎత్తేసిన బీఆర్ఎస్ పెద్దలు ధర్నాలకు దిగడం విడ్డూరంగా ఉందన్నారు. బీఆర్ఎస్ పాలనలో సీఎం, మంత్రులు సచివాలయానికి రాలేదని..ఏనాడు ప్రజలకు అందుబాటులో లేరని సీతక్క గుర్తు చేసారు. కానీ తాము మాత్రం నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నాట్లు తెలిపారు. దేశంలో సామాజిక న్యాయాన్ని, లౌకిక వాదాన్ని గెలిపించేందుకు ఇతర రాష్ట్రాల్లో తాము ప్రచారం చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వ పెద్దలు ప్రభుత్వ సొమ్ముతో ఇతర రాష్ట్రాల్లో రాజకీయ పర్యటనలు చేస్తే..తాము రాజ్యంగ పరిరక్షణ కోసం, కుల గణన కోసం పనిచేసే శక్తుల విజయాన్ని కాంక్షించి సొంత ఖర్చులతో తాము పర్యటిస్తున్నామన్నారు. మేమేంతో మాకంత అన్న నినాదాన్నినిజం చేసేందుకు సామాజిక విప్లకారుడిలా రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా చేస్తున్న పోరాటానికి మద్దతుగా తమ ప్రచారం కొనసాగుతుందన్నారు.

## సిపిఎం మండల కార్యదర్శిగా గుండెబోయిన రాజు



తెలంగాణ ముచ్చట్లు,జఫర్గడ్: సిపిఎం పార్టీ మండల కార్యదర్శిగా మండలంలోని తమ్మడపల్లి జి గ్రామానికి చెందిన గుండెబోయిన రాజును ఆదివారం జరిగిన ఎనిమిదవ మండల మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదే విధంగా మండల కమిటీ సభ్యులుగా కాట సుధాకర్, నల్ల తీగల శ్రీనివాస్, ఎస్.కె ఇక్బాల్, వడ్లకొండ సుధాకర్, ముక్కెర గంగరాజు, నర్సింగోజు రాజు, యాతం సమ్మయ్య, ఏం పెల్లి అజయ్, రాపర్తి రజిత, ఎండీ షబానా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా మండల కార్యదర్శి రాజు మాట్లాడుతూ... పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యవంతం చేసేందుకు పోరాట%శీ% నిర్వహిస్తానని పేర్కొన్నారు. నిరంతరం ప్రజలకు సిపిఎం కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తానని అన్నారు.

## 2 వ మండల బిజెపి క్రియాశీల సభ్యత్వం




గుంటూరు:సోమవారం నాడు గుంటూరు పశ్చిమ నియోజక వర్గ 2 వ మండల బిజెపి క్రియాశీల సభ్యత్వం 25 మందికి సంభందించిన సభ్యత్వ నమోదు పత్రములను పూర్తిచేసి క్రియాశీల సభ్యత్వ ఇన్చార్జి తాడువాయి రామకృష్ణ , మండల అధ్యక్షలు పెసల వెంకటేశ్వర్లు మరియు గుంటూరు జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి చెరుకూరి తిరుపతి రావు తో కలిసి గుంటూరు జిల్లా క్రియాశీల సభ్యత్వ ఇన్చార్జి శ్రీ కొత్తూరి సుబ్బారావు గారికి గుంటూరు జిల్లా ఇన్చార్జి రామకృష్ణా రెడ్డి గారి సమక్షంలో సమర్పించటం జరిగినది.ఈసందర్భముగా మండల క్రియాశీల సభ్యత్వ ఇన్చార్జి తాడు వాయి రామకృష్ణ మాట్లాడుతూ 2వ మండల పూర్తి స్థాయి అర్హత సాధించటంలో, సభ్యత్వాలను పూర్తి స్థాయి లో పూర్తి చేయటం లో జిల్లా ప్రధాన కార్యదర్శి చెరుకూరి తిరుపతి రావు అభినందించటం జరిగినది.

## సమగ్ర కుటుంబ సర్వేపై సందేహాలు వద్దు

**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**

**-వరంగల్ నగరంలోని 24వ డివిజన్ లో సర్వే తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించిన కలెక్టర్**



వరంగల్,తెలంగాణ ముచ్చట్లు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ కులగణన సర్వేపై సందేహాలు, అపోహాలు అవసరం లేదని, ప్రజలు సర్వే ప్రక్రియలో భాగస్వాములై తమ వివరాలను నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సూచించారు. సోమవారం వరంగల్ నగరం జిడబ్ల్యూ ఎంసీ లోని 24వ డివిజన్ ఫాటక్ మోహల్లా, ఎల్లంబజార్ లలో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే తీరును క్షేత్ర స్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి సమాచారం సేకరిస్తున్న తీరును, నిర్ణీత ఫారాలలో ఆయా కోడ్ ల వారీగా వివరాలు నమోదు చేస్తున్న విధానాన్ని గమనించారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ ఇంటింటి కుటుంబ సర్వేలో సమగ్ర సమాచారాన్ని సేకరించాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి సేకరించిన సమాచారం గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా జిల్లాలో సమగ్ర ఇంటింటి సర్వే కొనసాగుతోందని, ప్రజల నుండి సేకరించిన సమాచారాన్ని డేటా ఎంట్రీ ఆపరేటర్ల ద్వారా ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేసేవిధంగా చర్యలు తీసుకున్నామన్నారు.హా కలెక్టర్ వెంట జెడ్పి సీఈఓ రామిరెడ్డి, సిపిఓ గోవిందరాజన్, ఉప కమిషనర్ కృష్ణారెడ్డి, ఆర్ ఓ షాజాదిబేగం, ఆర్ ఐ సోహైల్, గణకులు తదితరులు ఉన్నారు.

## కుటుంబం ఉన్నతంగా ఎదగాలంటే విద్య తప్పనిసరి

**జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్**

నెల్లూరు, తెలంగాణ ముచ్చట్లు : కుటుంబం ఉన్నతంగా ఎదగాలంటే విద్య తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ పేర్కొన్నారు. సోమవారం భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను జాతీయ విద్యా దినోత్సవం, మైనార్టీల సంక్షేమ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్లో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మేయర్ స్రవంతి, జాయింట్ కలెక్టర్ కార్తీక్, డి ఆర్ ఓ ఉదయభాస్కర్ ఇతర అధికారులతో కలసి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూల మాలలతో ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, స్వాతంత్ర సమరయోధులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ హిందూ, ముస్లిం ఐక్యత కు ఎంతగానో కృషి చేశారన్నారు. అనేక వ్యాసాలు, కథనాల ద్వారా జాతిలో స్వాతంత్ర కాంక్షను రగిలించారన్నారు. బహుభాషా కోవిదులని, గొప్ప పండితులని, విద్య కు ఉన్న ప్రాధాన్యాన్ని ఆనాడే గుర్తించారన్నారు. అందరికీ విద్య అవసరమని, ఉన్నత విద్య ద్వారానే కుటుంబాలు ఉన్నతంగా ఎదుగుతాయన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక

# కలెక్టరేట్ లో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన



మహబూబాబాద్,తెలంగాణ ముచ్చట్లు: అధికారులపై తప్పుడు కథనాలు రాస్తున్న ఆ నలుగురి నకిలీ విలేకర్లపై చర్యలు తీసుకోవాలని,ఆ నలుగురు జర్నలిస్ట్ ల మూలంగా ఇబ్బందులు పడుతున్నామని,వివరణ లేకుండా అవాస్తవాలను ప్రచారం చేస్తూ సోషల్ మీడియాలో పోస్టింగ్ లు చేస్తున్న ఆ నలుగురిపై చర్యలు తీసుకోవాలని కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపిన అనంతరం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ కు పిర్యాదు చేసిన జిల్లా ఉద్యోగసంఘాల నాయకులు ఎన్జీవో,టీఎన్జీవో,డీపీఆర్వో రాజేంద్ర ప్రసాద్.

# పేకాట ఆడుతున్న 8 మంది వ్యక్తులను పట్టుకున్న పోలీసులు



జనగామ,తెలంగాణ ముచ్చట్లు: పాలకుర్తి మండలం,విష్ణుపురం గ్రామ సమీపంలో అనంతరెడ్డి గారి ఇంటి ముందు చెట్ల మధ్యలో పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం రాగా పాలకుర్తి ఎస్ ఐ పవన్ కుమార్ సిబ్బందితో వెళ్లి మూడు ముక్కల పేకాట ఆడుతున్న 8 మంది వ్యక్తులను పట్టుకున్నారు.పోలీసులను చూసి ఒక వ్యక్తి పారిపోయాడు.3300 రూపాయలను స్వాధీనం చేసుకున్న పోలీసులు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ సోమిరెడ్డి, కానిస్టేబుల్ సంపత్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్‌లో 236 అర్జీలు స్వీకరణ

**- నిర్ణీత కాలవ్యవధిలో అర్జీలకు పరిష్కారం చూపాలి - పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారానికి ప్రాధాన్యతనివ్వాలి - జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**



ఏలూరు,తెలంగాణ ముచ్చట్లు : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో అందిన ఫిర్యాదుల పరిష్కారాన్ని నిర్ణీత కాలవ్యవధిలో నాణ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో అర్జీదారుల నుంచి 236 ధరఖాస్తులు స్వీకరించినట్లు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, ఆర్డిఓ అచ్యుత అంబరీష్, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, డిప్యూటీ కలెక్టర్లు, భాస్కరరావు, మున్సిపల్ కమీషనరు ఎ. భానుప్రతాప్ లతో కలిసి ప్రజల నుండి పిర్యాదులు స్వీకరించారు. వివిధ సమస్యలపై వేదికనుంచే జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ కె. వెట్రిసెల్వి డివిజన్, మండలస్ధాయి అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి ఆదేశించారు. ఆయా సమస్యపై వేగంగా స్పందించి పరిష్కారం చూపాలన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ వాటిని పరిష్కరించడంపై దృష్టిపెట్టాలన్నారు. అందిన ఫిర్యాదులను తక్షణమే నిష్పక్షకంగా, సమర్ధవంతంగా పరిష్కరించాలన్నారు. పరిష్కరించబడిన ఫిర్యాదులపై అర్జీదారుని సంతృప్తిని తెలుసుకునేందుకు వివిధ స్ధాయిల్లో పరిశీలన జరుగుతుందన్నారు. ఫిర్యాదుదారులు విజ్ఞప్తులను అధికారులు క్షుణంగా పరిశీలించి రీఓపెనింగ్ లేకుండా చూడాల్సిన భాధ్యత అధికారులపై ఉందని కలెక్టర్ సూచించారు.

**అందిన అర్జీల్లో కొన్ని....** నిడమర్రు మండలం పెదనింద్రకొలను చెందిన పెద్దిరాజు తమ గ్రామంలో కూలరాజు చెరువు ప్రభుత్వ అనుమతి లేకుండా చేపలు, రొయ్యిలు పెంపకంగా మార్చినారు. దీనిద్వారా గ్రామాల్లో కాలుష్యం పెరుగుతుంది.దీనిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అర్జీ అందజేశారు. పోలవరానికి చెందిన షేక్ అహ్మద్ భాషా తమకు ఫ్యామిలీ సర్టిఫికెట్ ఇప్పించాలని కోరుతూ అర్జీ అందజేశారు.

# విద్య ద్వారా పేదరికం నుంచి శాశ్వతంగా విముక్తి.....

**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**-యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాల నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలి**

**-మానవ వనరులకు ముఖ్యమైన విద్య, వైద్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ**

**-మైనారిటీ సంక్షేమ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మంత్రి తుమ్మల, జిల్లా కలెక్టర్**





ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు: విద్య ద్వారానే పేదరికం నుంచి శాశ్వత విముక్తి లభిస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి ఖమ్మంలోని తెలంగాణ అల్ప సంఖ్యాకుల గురుకుల విద్యా సంస్థల (పాఠశాల, జూనియర్ కళాశాల) ఆధ్వర్యంలో నిర్వహించిన మైనారిటీ సంక్షేమ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మైనారిటీ వర్గాలలో ఆడ పిల్లలను బడికి పంపించాలంటే ఇబ్బంది పడే రోజుల నుంచి మన పిల్లలను చదివిస్తే తప్ప భవిష్యత్తు ఉండదు అని భావించే వరకు, పెద్ద ఎత్తున అన్ని కులాలు, మతాల వారు కలిసి విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మొట్ట మొదటి ప్రధాని నెహ్రూ నాయకత్వంలోని క్యాబినెట్ లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారని, ఆయన పుట్టిన రోజును జాతీయ విద్యా దినోత్సవంగా వేడుకలు నిర్వహిస్తున్నామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యపై అధికంగా శ్రద్ధ వహించిందని అన్నారు. ప్రపంచంతో పోటీపడే సమయంలో మన దేశం ఆశించిన స్థాయిలో విద్యలో ప్రగతి సాధించలేదని, మానవ వనరులకు సంబంధించిన విద్య, వైద్యం పక్కాగా అమలు చేయకుంటే భవిష్యత్తు తరాలు నిర్వీర్యం అయ్యే ప్రమాదం ఉందని, దీనిని గమనించి ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతిష్టాత్మకంగా చర్యలు తీసుకుంటుందని అన్నారు. యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాలను నిర్మించేందుకు కలెక్టర్ అనువైన స్థలాన్ని అందించారని, దీనిని వేగంగా నిర్మించుకొని పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్య అందిస్తామని అన్నారు. మనకు కేటాయించిన స్థలం లెవెలింగ్ పనులు త్వరగా ప్రారంభించాలని, రాష్ట్రంలోనే మొట్టమొదటిగా ఖమ్మం యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాలను పూర్తి చేయాలని, భవన నిర్మాణ పనులు జూన్, జూలై నాటికి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్రంలోనే మంచి స్కూలు రఘునాథ పాలెంలో ఉంది అనే కీర్తి మనకు రావాలని అన్నారు. సంపదలలో విద్య చాలా ముఖ్యమని, ఎంత బంగారం, డబ్బు సంపాదించిన దోచుకుంటారని, దొంగలు విద్యను దొంగలించలేరని, విద్య ప్రాముఖ్యత మనమందరం గమనించాలని అన్నారు. మన పిల్లలు చదువుకుంటే పేదరికం నుంచి శాశ్వతంగా బయట పడతామని అన్నారు. పిల్లలు బాగా చదవడం వల్ల తల్లిదండ్రులకు గర్వకారణం అవుతారని, చిన్నప్పటి నుంచి బాగా చదువుకోవడం వల్ల నేడు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఈ స్థాయిలో ఉన్నారని, ఇతరుల జీవితాలను బాగు చేసే అవకాశం వారికి లభించిందని మంత్రి తెలిపారు. ప్రతి విద్యార్థి జీవితంలో ఒక ఆశయాన్ని ఏర్పాటు చేసుకోవాలని, గొప్ప స్థాయికి చేరుకోవాలని విద్యార్థుల సంకల్పాన్ని నెరవేర్చే దిశగా ప్రజా ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని అన్నారు. గతంలో ప్రభుత్వాలు డైట్ చార్జీలు పెంచకపోవడం వల్ల కొంత ఇబ్బంది జరిగిందని, దీనిని గమనించి ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఉన్న డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని మంత్రి తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఉన్న వివిధ వర్గాల రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలను జిల్లా అధికారులు రెగ్యులర్ గా తనిఖీ చేస్తూ అక్కడ ఏవైనా లోటు పాట్లు ఉంటే వెంటనే సవరిస్తూ పిల్లలకు అవసరమైన సౌకర్యాలు కల్పించే విధంగా కృషి చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి జ్ఞాపకార్థం మైనారిటీ సంక్షేమ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తొలి నాళ్లలో మతం, కులం పేరుతో విడగొట్టాలని ప్రయత్నం చేశారని, దేశం రెండుగా విడిపోతున్న సమయంలో వేల సంవత్సరాల నుంచి అందరం కలిసి ఉన్నామని, మతం పేరుతో విడదీయవద్దని చెప్పిన మహనీయులు మౌలానా అబుల్ కలాం అని కలెక్టర్ తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత తొలి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రిగా పనిచేసి, పేదరికం విద్యతో మాత్రమే దూరమవుతుందని భావించి ప్రతి పేదవాడికి విద్య అందే దిశగా చర్యలు తీసుకున్నారని అన్నారు. వ్యక్తిగతంగా మతపరమైన సంప్రదాయాలు పాటిస్తూ మనమంతా భారతదేశంలో భాగమని తెలిపారని అన్నారు. మన రాష్ట్రంలో ప్రభుత్వం మైనారిటీ విద్యపై దృష్టి పెడుతూ గురుకులాలను ఏర్పాటు చేసిందని, ప్రత్యేకంగా మైనారిటీ బాలికల విద్యపై దృష్టి సారించి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇక్కడ అన్ని కులాలు, వర్గాల వారు కలిసి చదువుకుంటున్నారని అన్నారు. గంగా జమునా తహజీబ్ లాగా మనమంతా కలిసి జీవిస్తున్నామని, ముందు నుంచి కుల, మతాలకు అతీతంగా పిల్లలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కస్తాల సత్యనారాయణ, జిల్లా మైనారిటీ విద్యా సంస్థల ప్రిన్సిపాల్ సీత మహాలక్ష్మి, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, టీచర్లు, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

# గుండ్లకమ్మ నదిలో గల్లంతైన పేద ఫోటోగ్రాఫర్ కుటుంబానికి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి బాసట

దర్శి,తెలంగాణ ముచ్చట్లు :గత రెండు రోజులు క్రితం ఫోటోగ్రాఫర్ వృత్తి చేసుకునే ముండ్లమూరు మండలం తూర్పు ఖమ్మంపాడు పంచాయతీ చెందిన తేలుకుట్ల వెంకట నారాయణ అనే యువకుడు గుండ్లకమ్మ నదిలో గల్లంతై మృతి చెందిన విషయం మనకు తెలిసిందే. ఈ సందర్భంగా దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మృతుడైన ఫోటోగ్రాఫర్ వెంకట్ నారాయణ భార్య పద్మ నిండు గర్భవతి తో ఒంగోలు ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్ళింది. ఆమెకు ఆపరేషన్ చేసి తల్లి బిడ్డను కాపాడగలమని అక్కడి వైద్యులు తెలిపారు. ఆపరేషన్ కు లక్ష రూపాయలకు పైగా ఖర్చు అవుతుందని వైద్యులు తెలపడంతో, అంత స్తోమత మా దగ్గర లేదంటూ వారి కుటుంబ సభ్యులు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కి తమ ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై చలించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఉచితంగా వైద్య సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం సోమవారం నరసరావుపేటలో తన కడియాల హాస్పిటల్ నందు ఉచితంగా ఆపరేషన్ చేసి తల్లిని బిడ్డని కాపాడారు. వెంకట్ నారాయణ కు ఆడబిడ్డ జన్మించడం తో ఆ కుటుంబ సభ్యులు ఆనందంతో మన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కు కృతజ్ఞతలు తెలియజేశారు. అయితే వీరి వైద్య ఖర్చులకు అయ్యే లక్ష రూపాయలను పుట్టిన ఆడబిడ్డ పేరుతో డిపాజిట్ చేసి భవిష్యత్తులో ఆమె చదువులకు ఉపయోగించాలని కూడా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కుటుంబ సభ్యులకు చెప్పడంతో వారు మరింత ఆనందంతో కళ్ళు చమర్చి మీరు చెప్పిన ప్రకారం బిడ్డ భవిష్యత్తు కోసం ఆ లక్ష రూపాయల డబ్బును డిపాజిట్ చేసి అమ్మాయి చదువుకు వినియోగిస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆపరేషన్ పూర్తి చేశారు.ఈసందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ...నాకు ఎంతో ఆనందంగా ఉందని మన కూటమి ప్రభుత్వంలో మన ప్రియతమ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు, ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ గారు, ఐటీ శాఖ మాత్యులు లోకేష్ బాబు స్ఫూర్తితో దర్శి ప్రజల బాగోగులుచూసుకునేబాధ్యత నేను తీసుకున్నానన్నారు.



# చిన్న పత్రికల ఎంపానెల్మెంట్ వెంటనే చేపట్టాలి

-ఎన్. యు. జె. జాతీయ ఉపాధ్యక్షుడు పురుషోత్తం నారగౌని
-తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ కామారెడ్డి జిల్లా కమిటీ ఎన్నిక
-జిల్లా అధ్యక్షుడిగా సీనియర్ పాత్రికేయుడు బో కల వేణు
-ప్రధాన కార్యదర్శి గా రావుల పల్లి మధు
-జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడిగా కాంబ్లే బాలాజీ
-తెలంగాణ మీడియా పాలసీ ప్రకటించాలి
-తెలంగాణ ప్రెస్ మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి
-జర్నలిస్టుల సంక్షేమ పథకాలు ప్రభుత్వమే ప్రత్యక్షంగా ఇవ్వాలి




కామారెడ్డి,తెలంగాణ ముచ్చట్లు: రాష్ట్ర ఆవిర్భావం కోసం అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం రావడంలో కీలక పాత్ర పోషించిన చిన్న పత్రికలు ( స్థానిక పత్రికల ) సమస్యల పై ప్రభుత్వం వెంటనే స్పందించి గత ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఎంపానెల్మెంట్ వెంటనే చేపట్టి ఋణభారంతో బ్రతుకులీడుస్తున్న పాత్రికేయులను ఆదుకోవాలని జాతీయ జర్నలిస్ట్ యూనియన్ (ఎన్. యు. జె. (ఐ) జాతీయ ఉపాధ్యక్షుడు పురుషోత్తం నారగౌని అన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ కామారెడ్డి జిల్లా కమిటీ ఎన్నిక రాష్ట్రం ప్రధాన కార్యదర్శి శ్రీ తోకల అనిల్ కుమార్ అధ్యకతన సోమవారం రోజున జిల్లా కేంద్రంలో జరిగినది. ఈ కార్యక్రమానికి ఎన్. యు. జె. జాతీయ ఉపాధ్యక్షుడు పురుషోత్తం నారగౌని ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ప్రజాస్వామ్య విలువలు కాపాడడం లోనూ అలాగే ప్రజా సమస్యలు వెలుగులోకి తీసుకురావడమే కాకుండా వాటి పరిష్కారానికి కూడా కృషి చేస్తున్న చిన్న పత్రికల పరిస్థితి చాలా దయనీయంగా ఉందన్నారు. గత ప్రభుత్వం ఎన్నో ప్రమాణాలు చేసినప్పటికీ ఒక్కటి అమలుకు నోచు కోలేదని వందలాది చిన్న పత్రికలు ఎమ్పనెల్మెంట్ లేక ప్రభుత్వ ప్రకటనలు రాకపోవడంతో ఆయా పత్రికల యాజమాన్యాలు దుర్భర పరిస్థితి ఎరుకొంటున్నాయని వీటి గురించి అన్నీ విషయాలు స్పష్టంగా తెలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే వీటిని ఆదుకొని తెలంగాణ అస్తిత్వాన్ని నిలబెట్టాలని అన్నారు. ప్రభుత్వం వెంటనే పట్టించుకుని, ఆర్థిక సహాయ ప్యాకేజీలను ప్రకటించాలని ఆయన కోరారు. అలాగే తెలంగాణ మీడియా పాలిసినీ ప్రకటిండం, తెలంగాణ ప్రెస్ అండ్ మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఇంకా, తెలంగాణ భూమి పుత్రులైన పాత్రికేయులకు మాత్రమే ఇళ్ల స్థలాలు కేటాయించాలని వారు తమ జీవితాన్ని పత్రికా రంగానికి అంకితం చేసి, ప్రజల గొంతుకగా నిలుస్తున్నారన్నారు . అలాగే జర్నలిస్టు స్కీమ్ లలో యూనియన్ల పాత్రను తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా టి. ఎస్. జె. యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ తోకల అనిల్ మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న యూనియన్లు జర్నలిస్టు ల సంక్షేమం కోసం కాకుండా తమ వ్యక్తిగత ప్రయోజనాలకే పరిమితమయ్యాని అలా కాకుండా తాము ఒక ప్రత్యామ్నాయ జర్నలిస్టు ఉద్యమ నిర్మాణానికి శ్రీకారం చూట్టామని అన్నారు. ఇంకా ఈ సమావేశంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బాపిరెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు కే శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

**కామారెడ్డి జిల్లా కమిటీ :** జిల్లా అధ్యక్షుడిగా బోకల వేణు, ఉపాధ్యక్షులుగా నిస్సి సామ్ సన్ , కుంటోళ్ల యాదయ్య, సాయిబాబా, ప్రధాన కార్యదర్శిగా రావులపల్లి మధు, సంయుక్త కార్యదర్శిగా బాలవంతుల శ్రావణ్ , కోశాధికారి గా సాంకే నారాయణ, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడిగా కాంబ్లే బాలాజీ, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఏం. డి. ఇలియాస్, సంయుక్త కార్యదర్శిగా సీనియర్ పాత్రికేయులు కౌసర్ అలీ ఎన్నికయ్యారు.

# కలెక్టర్‌పై దాడి.. రాళ్లు, కర్రలతో విరుచుకుపడిన రైతులు



వికారాబాద్ జిల్లా కలెక్టర్‌పై దాడి జరిగింది. ఫార్మా కంపెనీ ఏర్పాటుకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న రైతులు.. ప్రజాభిప్రాయ సేకరణ కోసం వచ్చిన కలెక్టర్, అధికారుల వాహనాలపై రాళ్లు, కర్రలతో దాడులు చేశారు. ఈ క్రమంలోనే రైతులను శాంతపరిచేందుకు కలెక్టర్ ప్రయత్నించగా.. ఆయనపై కూడా వెనుక నుంచి ఓ గుర్తు తెలియని వ్యక్తి దాడి చేసినట్లు విజువల్స్ కనిపిస్తున్నాయి. అధికారులు చెబుతున్న వివరాల ప్రకారం.. దుద్యాల మండలం లగచర్ల గ్రామ సమీపంలో ఫార్మా సంస్థ ఏర్పాటు చేయాలని భావించిన ప్రభుత్వం.. అందుకు సంబంధించిన భూ సేకరణ కోసం రైతులతో ప్రభుత్వం చర్చిస్తోంది. అయితే ఫార్మా కంపెనీ ఏర్పాటును స్థానిక రైతులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న విషయం తెలుసుకున్న ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణకు సిద్ధమైంది. ఈ క్రమంలోనే దుద్యాల శివారులో సోమవారం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నామని, అక్కడకు రైతులంతా రావాలని గ్రామస్థులకు అధికారులు సూచించారు. ఇక ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, కొడంగల్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కడా) ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, అదనపు కలెక్టర్ లింగానాయక్, సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ దుద్యాల శివారు ప్రాంతానికి చేరుకోగా.. రైతులు మాత్రం లగచర్లలోనే ఉండిపోయారు. అదే టైంలో గ్రామానికి చెందిన సురేశ్ అనే వ్యక్తి బాధిత రైతుల తరఫున ప్రజాభిప్రాయ సేకరణ వేదిక వద్దకు వచ్చి.. కలెక్టర్ ప్రతీక్‌జైన్‌తో మాట్లాడారు. రైతులంతా తమ ఊరిలో ఉన్నారని.. అక్కడే ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించాలని కోరారు. దీంతో కలెక్టర్, ఇతర అధికారులు అంగీకరించి అక్కడికి బయల్దేరి వెళ్లారు. కానీ అధికారులు గ్రామంలోకి చేరుకోగానే.. రైతులంతా ఒక్కసారిగా వారితో వాగ్వాదానికి దిగడమే కాకుండా.. వాహనాలపై రాళ్లు, కర్రలతో దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో వాహనాల అద్దాలు ధ్వంసమయ్యాయి. కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డికి రాళ్లు తగలడంతో గాయాలయ్యాయి. కలెక్టర్ ప్రతీక్ జైన్, అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్‌లపై కూడా రైతులు దాడి చేశారు. వెంకట్ రెడ్డి పొలాల వెంబడి పరుగెత్తి అక్కడి నుంచి వెళ్లిపోయారు. జిల్లా కలెక్టర్‌తో పాటు మిగిలిన అధికారులు వాహనాల్లో వెనుతిరిగి వెళ్లిపోయారు. అయితే ముందు జాగ్రత్తగా బందోబస్తు లేకుండా వెళ్లడం వల్లే ఈ దాడులు జరిగాయని తెలుస్తోంది.

# భారత రత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదిన వేడుకలు

కృత్తివెన్ను,తెలంగాణ ముచ్చట్లు : భారత రత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదిన వేడుకలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లె పాలెం నందు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా హెచ్ ఎమ్ ఏసు పాదం,రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొప్పినీడి సూర్య ప్రకాష్ మౌలానా చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సూర్య ప్రకాష్ మాట్లాడుతూ మౌలానా జన్మ దినాన్ని రాష్ట్రీయ శిక్షా దివస్ అనికూడా పిలుస్తారని,దేశంలోనే విద్యాభివృద్ధికి విశేష కృషి చేసిన మహనీయులని,స్వాతంత్రం వచ్చిన తరువాత మన దేశానికి మొదటి విద్యా శాఖా మంత్రిగా 1947 నుండి 1958 వరకు సమర్ధవంతంగా నిర్వహించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. స్వయంగా సాహితీవేత్త అయిన మౌలానా "ఇండియా విన్స్ ఫ్రీడమ్" ను వ్రాసారు. ఈయన విద్యాశాఖ మంత్రి గాపనిచేసిన తొలి ఐదేళ్లలో నే యూజీసీ ,ఐసీసీర్ ,ఏఐసీటటీయూ , సి ఐ ఎస్ ఆర్ వంటి ప్రతిష్టాత్మక సంస్థల తో పాటు ఖరగ్ పూర్‌లో సాంకేతిక విద్యా సంస్థను ఏర్పాటు చేశారని అన్నారు. మౌలానా విద్యారంగానికి చేసిన సేవలకు గుర్తుగా1992 లో భారత ప్రభుత్వం అత్యున్నత పురస్కారమైన "భారత రత్న "ఇచ్చి గౌరవించింది అని అన్నారు. ఈ కార్య క్రమంలో విజయ్ కుమార్, పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై కేసు నమోదు విషయంలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

-రాజన్న సిరిసిల్ల ఎస్ పి కి ఫిర్యాదు చేసిన ఎన్ యుజెఐ, టిఎస్ జెయు నేతలు



వేములవాడ,తెలంగాణ ముచ్చట్లు: యూసుఫ్ అనే వ్యక్తి తనపై సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టారంటూ చేసిన ఫిర్యాదుపై ఎలాంటి విచారణ చేయకుండానే వేములవాడ టౌన్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ చేసిన కేసు నమోదుపై సంపూర్ణ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఎన్ యుజెఐ జాతీయ ఉపాధ్యక్షులు నారగౌని పురుషోత్తం, తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టీఎస్ జెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ నాయకత్వంలో సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీని కలిసి వినతి పత్రం సమర్పించారు. యూసుఫ్ ఫిర్యాదుతో టీఎస్ జెయు నాయకులు కొల్లూరి శ్రీనివాస్, బాలకృష్ణ, గున్నాల నరేష్, ఖమ్మం రమాకాంత్, కోలగాని చందు, దూస రాజేందర్ లపై కేసు నమోదు చేశారని వారు వివరించారు. అక్రమంగా నమోదు చేసిన కేసులను ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. యూసుఫ్ కక్షపూరితంగా వ్యవహరిస్తూ కేసులు నమోదు చేయిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని వివరించారు. ఈ మేరకు జిల్లా ఎస్ పి సానుకూలంగా స్పందించినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీఎస్ జెయు నాయకులు, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# సర్పంచుల పెండింగ్ బిల్లులు అడిగితే అక్రమ అరెస్టు లు చేయడం సరి అయినది కాదు

- సర్పంచుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్



హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : సర్పంచుల పెండింగ్ బిల్లులు అడిగితే అక్రమ అరెస్టు లు చేయడం సరి అయినది కాదు అని సర్పంచుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ ,ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈరోజు రాజన్న సిరిసిల్ల జిల్లాలో సర్పంచులు చలో కలెక్టరేట్ కార్యక్రమం చేస్తుండగా సర్పంచులను ఎక్కడికక్కడ అరెస్టులు చేయడం ప్రభుత్వం సరైనది కాదని డిమాండ్ చేశారు ప్రాణ త్యాగాలకు కూడా భయపడకుండా ఉన్నాము అరెస్టులకు భయపడేది లేదు అన్నారు ప్రభుత్వం ఈనెల ఆఖరిలోగా మా సర్పంచ్ల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి. ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు అయినా ఒక స్పష్టమైన ప్రకటన చేయలేక పోయిందన్నారు ప్రభుత్వం మా బిల్లులు ఇచ్చి పాలాభిషేకం చేయించుకోవాలని కానీ మా పైన కక్ష సాధింపు చర్యలు మానుకొని మా సర్పంచులను చర్చలకు పిలిచి సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని కోరినారు లేనియెడల కుటుంబ సమేతంగా బంధుమిత్రులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామని అన్నారు.

# రక్తదానం చేసిన రిపోర్టర్ మడిపల్లి రాంబాబు



తిరువూరు,తెలంగాణ ముచ్చట్లు : తిరువూరు బోసు బొమ్మ సెంటర్ హాన్సు ఆర్థో కేర్ హాస్పటల్లో గంపలగూడెం మండలం నెమలి గ్రామానికి చెందిన మనుబోలు సావిత్రి యాక్సిడెంట్ అయి చికిత్స పొందుతుంది ఆమెకు సర్జరీ నిమిత్తం ఓ పాజిటివ్ బ్లడ్ గ్రూప్ రెండు ప్యాకెట్లు అవసరం కాగా తిరువూరు హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ మర్సకట్ల కుమార్ సీనియర్ న్యాయవాదిని ఫోన్లో సంప్రదించారు. వెంటనే స్పందించిన కుమార్ గ్రూపు సభ్యులైన రాంబాబు కి తెలపగా వెంటనే క్షణాల వ్యవధిలో హాస్పిటల్ కి వచ్చి బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ సభ్యులు వెంపాటి మణిరత్నం అబ్రహం, తిరువూరు కామెడీ స్టార్ ఫజల్ భాయ్, రిపోర్టర్ ఎం. నరేష్ ,ల్యాబ్ టెక్నీషియన్ రామారావు పాల్గొన్నారు. అత్యవసర సమయంలో ఫోన్ చేసిన వెంటనే స్పందించి నిమిషాల వ్యవధిలో హాస్పటల్ కి వచ్చి బ్లడ్ డొనేట్ చేసిన రిపోర్టర్ రాంబాబుకి సావిత్రి కుటుంబ సభ్యులు, డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# శావల దేవదత్‌ను కలిసిన తాళ్లూరి

తిరువూరు, తెలంగాణ ముచ్చట్లు : ఏపీ స్టేట్ ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ ఛైర్మన్ గా నియమితులైన శావల దేవదత్ నీ తిరువూరు వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తిరువూరు ఏఎంసీ మాజీ చైర్మన్, సీనియర్ న్యాయవాది తాళ్లూరి రామారావు. ఈ సందర్భంగా తాళ్లూరి మాట్లాడుతూ టిక్కెట్ దక్కపోయినా పార్టీ గెలుపు కోసం కృషి చేసిన క్రమశిక్షణ గల నాయకుడు శావల దేవదత్ అని ప్రజలకి మరింత సేవ చేసి మరెన్నో ఉన్నత పదవులు అందుకోవాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరువూరు బార్ అసోసియేషన్ చేసిన మాజీ అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సంకురాత్రి జనార్ధన్ రావు,న్యాయవాది ఇనుగంటి మురహరి రావు(107 బూతు కన్వీనర్) తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సీనియర్ న్యాయవాది మర్సకట్ల కుమార్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# దేశాభివృద్ధికి మౌలాన అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయం

## - విద్యార్థులు ఉన్నత స్థాయిలో రాణించి పది మందికి స్ఫూర్తిదాయకంగా ఉండాలి

## -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



నంద్యాల, తెలంగాణ ముచ్చట్లు : దేశ తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర సమరయోధులు భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశాభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం నంద్యాల పట్టణంలోని మున్సిపల్ టౌన్ హాల్ లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్, ఇతర ప్రజాప్రతినిధులు పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి, మైనార్టీ సంక్షేమ అధికారి సబిహా పర్వీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ డాక్టర్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశ ప్రగతికి, దేశ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, బెంగాలీ, హిందీ తదితర ఎన్నో భాషలు నేర్చుకోవడంతోపాటు తత్వశాస్త్రము,హొగణితము, చరిత్రలను అభ్యసించి తొలి విద్యాశాఖ మంత్రిగా దీర్ఘకాలం పనిచేసి దేశానికి విశిష్ట సేవలు అందించారని కలెక్టర్ కొనియాడారు. నేటి విద్యార్థులు కూడా ఆయన బాటలో నడిచి కొత్త విషయాలు నేర్చుకుని సమాజానికి ఏ విధంగా తన వంతు కృషి చేయగలమో నిర్దేశించుకోవాలని విద్యార్థులకు హిత బోధ చేశారు. హిందూ, ముస్లిం సఖ్యతకు ఎంతో కృషి చేసి అందరూ కలిసిమెలిసి ఉండాలనే లక్ష్యంతో ద హిలాల్ పత్రికను స్థాపించి ఐక్యతకు అబుల్ కలాం ఆజాద్ కృషి చేశారన్నారు. ప్రతి వ్యక్తి ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే విద్య ఎంతో అవసరమని విద్య యొక్క ప్రాధాన్యతను విస్తృతంగా వ్యాప్తి చెందించడంలో అబుల్ కలాం ఆజాద్ విశిష్ట కృషి చేశారన్నారు. విద్యార్థులు ఉత్తమంగా విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిలో రాణించడంతోపాటు పదిమందికి స్ఫూర్తిదాయకంగా ఉండాలని కలెక్టర్ ఉద్బోధించారు. కనీసం డిగ్రీ ఉత్తీర్ణత అయితే అన్ని పోటీ పరీక్షలకు అర్హత సంపాదించుకోవచ్చన్నారు. జిల్లాలో బాల్య వివాహాలను నియంత్రించి పిల్లలను బాగా చదివించి కెరీర్ పరంగా ఉన్నత విద్యను ప్రోత్సహించేందుకు తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. చెడు వ్యసనాలు, చెడు సాన్నిత్యానికి బానిస కాకుండా చదువు, ఆటపాటల పట్ల తల్లిదండ్రులు, గురువులు దృష్టి సారించాలన్నారు. సోషల్ మీడియాపై ఆధారపడకుండా స్థానిక గ్రంథాలయాలకు వెళ్లి బుక్ రీడింగ్ అలవాటు చేసుకుంటే భవిష్యత్తులో అన్ని విధాల చురుకుగా ఉండగలిగే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మన జిల్లాలో ఉండడం గొప్ప అవకాశం అని ఉర్దూ పాఠశాలలు, కళాశాలలకు ఉన్న సమస్యలపై మంత్రి మార్గదర్శకాలతో పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు.

# ప్రజా హక్కుల సభను జయప్రదం చెయ్యండి

## సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకుడు గాలి రవిరాజ్



ఆత్మకూరు, తెలంగాణ ముచ్చట్లు : నందికొట్కూరు పట్టణంలో సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకుడు గాలి రవిరాజ్ ఐసా జిల్లా ఉపాధ్యక్షులు వేటూరి.రంగస్వామి ఆధ్వర్యంలో ప్రజా హక్కుల సభ పోస్టర్లను విడుదల చేశారు అనంతరం జిల్లా నాయకుడు గాలి రవిరాజ్ మాట్లాడుతూ డిసెంబర్ 04న విజయవాడ జింఖానా గ్రౌండ్ నందు జరిగే సభకు పెద్దఎత్తున తరలి రావాలని వారు కార్యకర్తలకు పిలుపునిచ్చారు రాష్ట్రం లో సూపర్ సిక్స్ పథకాలే కాదు ప్రజలు కోరే ప్రజా సిక్స్ పథకాలను సాధించుకోవాలని వారు అన్నారు రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పేరుతో ఆరు ప్రధాన జనాకర్షణ పథకాలను అమలు చేయడంలో విఫలమైయ్యారని వారన్నారు రాష్ట్రం లో అభివృద్ధి మౌలిక వసతులు ఊఫాది అవకాశాలు పెరుగుతాయన్నారు.



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక
మంగళవారం 12-11-2024


# సినిమా న్యూస్



# ధనుష్ తో కృతిసనన్ ఇంటిమేట్ సీన్లా?




కోలీవుడ్ స్టార్ ధనుష్- ఆనంద్ ఎల్ రాయ్ మూడవ చిత్రానికి రెడీ అవుతోన్నసంగతితెలిసిందే. ఇప్పటికే ఈ కాంబోలో రిలీజ్ అయిన రాంఝానా,-ఆంత్రం గిరే సంచలనం విజయాలు సాధిం చడంతో? బాలీవుడ్ లో ధనుష్ కి ప్రత్యేకమైన క్రేజ్ ఏర్పడింది. దీంతో మళ్లీ ఐదేళ్ల తర్వాత మచ్చటగా మూడవసారి చేతులు కలుపుతు న్నారు. ఇప్పటికే సినిమా టైటిల్ ఫిక్స్ అయింది. తేరే ఇష్క్మే అనే టైటిల్ని ప్రకటించారు. ప్రేమలో విఫల మైన ఓ యువకుడి కథ ఆధారంగా తీస్తున్నారు. ఇందులో ఆ యువకుడి పాత్రలో ధనుష్ నటిస్తున్నాడు. కథలో బలమైన ఎమోషన్ తో పాటు అంతకు మించి రొమాంటిక్ యాంగిల్ కూడా ఉందని సమాచారం. దీంతో ధనుష్ ఈసారి కాస్త కండీషన్లు లేకుండానే నటించాల్సి ఉందని బాలీవుడ్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. స్టోరీ డిమాండ్ మేరకు ఆనంద్ ఎల్ రాయ్ ఈసారి ఇంటిమేట్ సన్నివేశాల జోలికి సైతం వెళ్తున్నాడుట. ధనుష తో ఆనంద్ తీసిన రెండు సినిమాల విషయంలో రొమాంటిక్ అంశాలు ఎక్కడా టచ్ చేయలేదు. ఆ స్టోరీ లు డిమాండ్ చేయకపోవడంతో వాటి జోలికి ఆనంద్ వెళ్లలేదు. కానీ తేరే ఇష్క్ మే%-% మాత్రం రొమాంటిక్ సన్నివేశాల్ని డిమాండ్ చేయడంతో కొన్ని ఇంటిమేజ్ సన్నివేశాలు కూడా రాసారుట. వాటిలో ధనుష్ తప్పక నటించాల్సిందే అంటున్నారు. ఇందులో ధనష్ కి జోడీగా కృతిసనన్ ని హీరోయిన్ గా తీసుకున్నారు. అంటే ధనుష్ తో కలిసి ఇంటిమేట్ సన్నివేశాల్లో నటించాల్సింది ఆమెనని తెలుస్తోంది. ధనుష్ దర్శకుల హీరో. అందులో ఎలాంటి డౌట్ లేదు. అయితే ఆన్ స్క్రీన్ పై రొమాంటిక్ సన్నివేశాలు అతడు కెరీర్ లో ఇంతవరకూ పెద్దగా చేసింది లేదు. పెర్ఫార్మెన్స్ తోనే రాణించే నటుడు. కానీ ఈసారి రాయ్ కోసం రాజీ పడాల్సిందే. త్వరలోనే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలవుతుంది.

# దేవర: థియేటర్‌లో హిట్టు.. మరి ఓటీటీలో?



థియేటర్లో ప్రేక్షకులు సినిమాని ఎక్స్ పీరియన్స్ చేయడానికి, ఓటీటీ లేదా టీవీలలో సినిమా చూడటానికి చాలా తేడా ఉంటుంది. బిగ్ స్క్రీన్ మీద గొప్పగా అనిపించిన సీన్, స్మాల్ స్క్రీన్ మీద ఆ ఫీల్ ని కలిగించకపోవచ్చు. ఇటీవల కాలంలో బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ గా నిలిచిన చాలా మూవీస్, ఓటీటీకి వచ్చాక ట్రోలింగ్ ఎదుర్కొన్నాయి. ఇక్కడ స్కిప్ చేస్తూ సీన్ టూ సీన్ నిశితంగా పరిశీలించే అవకాశం ఉండటంతో, నెటిజన్లు కొందరు బాగాలేని సన్నివేశాలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ నెగెటివ్ కామెంట్స్ చేస్తున్నారు. ఇప్పుడు 'దేవర 1' సినిమా విషయంలోనూ ఇదే జరుగుతోంది. యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం "దేవర". సెప్టెంబర్ నెలాఖరున రిలీజైన ఈ సినిమా టాక్ తో సంబంధం లేకుండా భారీ కలెక్షన్స్ రాబట్టింది. వరల్డ్ వైడ్ గా 500 కోట్లకు పైగా వసూళు సాధించి, బ్లాక్ బస్టర్ హిట్టయిందని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రం రీసెంట్ గా నెట్ ఫ్లిక్స్ ఓటీటీ వేదికగా స్ట్రీమింగ్ కు వచ్చేసింది. నెంబర్ వన్ స్థానంలో ట్రెండింగ్ లో కొనసాగుతోంది. అయితే ఫ్యాన్స్ ను విపరీతంగా ఆకట్టుకుంటున్న ఈ సినిమాకి, ఓ వర్గం ఓటీటీ ఆడియన్స్ నుండి మిశ్రమ స్పందన లభిస్తోంది. 'దేవర 1' చిత్రంలో క్యారెక్టరైజేషన్స్ చాలా బలహీనంగా ఉన్నాయని, రైటింగ్ చాలా పూర్ గా ఉందని, లాజిక్ లేని సీన్స్ ఉన్నాయంటూ డైరెక్టర్ కొరటాల శివను విమర్శిస్తున్నారు. ఎన్టీఆర్ టాలెంట్ ను పూర్తిగా వినియోగించుకోలేకపోయాడని, అతనిలోని బెస్ట్ ను చూపించడంలో దర్శకుడు ఫెయిల్ అయ్యాడని ట్రోల్ చేస్తున్నారు. పెద్ద ఎన్టీఆర్ కంటైనర్స్ ను నెట్టుకుంటూ వెళ్లి లోయలో పడేసే సీన్, చిన్న ఎన్టీఆర్ సముద్రంలో నుంచి తిమింగిలాన్ని లాక్కుంటూ వచ్చే సన్నివేశాలను సరిగా తీయలేదని యాంటీ ఫ్యాన్స్ కామెంట్స్ వస్తున్నాయి. ట్రోలింగ్ స్టఫ్ గా మార్చేశాడని అంటున్నారు. దేవరలో కెమెరామెన్ రత్నవేలు పనితనాన్ని కూడా విమర్శిస్తున్నారు. కొన్ని చోట్ల కెమెరా వర్క్ చాలా దారుణంగా ఉందని, ఎన్టీఆర్ చాలా సన్నివేశాల్లో పొట్టిగా కనిపించేలా ఫ్రేమ్స్ పెట్టాడని అభిప్రాయపడుతున్నారు. అయితే ఊహించినట్లుగానే రెండు పాత్రల్లో తారక్ నటనకు ఓటీటీ ప్రేక్షకుల నుంచి ప్రశంసలు లభిస్తున్నాయి. ఎన్టీఆర్ నటన, కొన్ని ఎలివేషన్ సీన్స్, వాటర్ బ్యాక్ డ్రాప్ లో సెట్ చేసిన సన్నివేశాలు, ముఖ్యంగా అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్ 'దేవర 1' సినిమాని కాపాడాయాయని అంటున్నారు.

# శ్రీలీలకు ఊ అంటారా?.. ఊహూ అంటారా?



అల్లు అర్జున్, సుకుమార్ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న "పుష్ప 2: ది రూల్" సినిమా విడుదలకు నెల రోజుల సమయం కూడా లేదు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. మరోవైపు 'కిస్సిక్' అనే ఐటెం సాంగ్ షూటింగ్ జరుగుతోంది. ఇందులో ఐటెం భామగా శ్రీలీల ఆడిపాడనుంది. రెండు రోజుల క్రితమే సెట్స్ నుంచి ఆమె స్టిల్ ఒకటి లీక్ అవ్వగా.. మేకర్స్ ఆదివారం అదే లుక్ లో ఓ పోస్టర్ ని అఫీషియల్ గా రిలీజ్ చేశారు. దీంతో 'పుష్ప 1'లో ఐటెం చేసిన సమంతను శ్రీలీల మరిపిస్తుందా? అనే డిస్కషన్ మొదలైంది. 'పుష్ప: ది రైజ్' సినిమాలో సమంత రూత్ ప్రభు చేసిన 'ఊ అంటావా మావా.. ఊహూ అంటావా మామా' పాట ఎంత పెద్ద హిట్టయ్యిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. భాషతో సంబంధం లేకుండా పాన్ ఇండియాని ఊపేసిన పాట ఇది. ఇప్పుడు "పుష్ప 2"లో అంతకుమించిన స్పెషల్ సాంగ్ ను ఆడియన్స్ ఎక్స్పెక్ట్ చేస్తున్నారు. అందుకే ఊ అంటావా రేంజ్ లో 'కిస్సిక్' పాట ఉంటుందా? ఐటెం గర్ల్ గా సామ్ ను శ్రీలీల మరిపిస్తుందా లేదా? అనే అనుమానాలు అందరిలో ఉన్నాయి. 'పుష్ప'లో ఐటెం సాంగ్ చేసేటప్పటికే సమంత స్టార్ హీరోయిన్ గా వెలుగొందుతోంది. 'ఫ్యామిలీ మ్యాన్ 2' వెబ్ సిరీస్ తో నార్త్ ఆడియన్స్ దృష్టిలో పడింది. ఆమె కెరీర్ తొలి ప్రత్యేక గీతం కావడంతో మంచి క్రేజ్ ఏర్పడింది. దీనికి తగ్గట్టుగా సాంగ్ ఉండటంతో, నెక్ట్స్ లెవల్ కు రీచ్ అయింది. ఇక్కడ 'పుష్ప 2' విషయానికొస్తే, శ్రీలీల ఇంకా స్టార్ హీరోయిన్ రేంజ్ కు వెళ్ళలేదు. అయినప్పటికీ మంచి క్రేజ్ ఉంది. తన గ్లామర్ తో, డ్యాన్స్ లతో విపరీతమైన ఫాలోయింగ్ ఏర్పరచుకుంది. ఇప్పుడు మేకర్స్ సైతం ఆమెను 'ది డ్యాన్సింగ్ క్వీన్'గా అభివర్ణించారు. 'కిస్సిక్' సాంగ్ డ్యాన్స్ ఫీస్ట్ గా, మ్యూజికల్ డిలైట్గా ఉండబోతోందని పేర్కొన్నారు.శ్రీలీల మంచి డ్యాన్సర్. దానిని ఎవరూ కాదనలేరు. కాకపోతే ఐటెం సాంగ్స్ లో డ్యాన్స్ తో పాటుగా, దానికి తగ్గట్టుగా ఎక్స్ ప్రెషన్స్ ఇవ్వడం చాలా ఇంపార్టెంట్. ఊ అంటావా పాటలో ఐటెం భామగా సమంత హావభావాలు చాలా బాగా పలికించింది. అందుకే ఇప్పుడు శ్రీలీల కూడా ఆ స్థాయిలో ఎక్స్ ప్రెషన్స్ ఇవ్వగలదా? సామ్ ను అందుకోగలదా? స్పెషల్ సాంగ్ లో మెప్పించగలదా? అనే చర్చలు జరుగుతున్నాయి. రేపు సినిమా రిలీజైన తర్వాత కూడా సమంత, శ్రీలీల మధ్య కచ్చితంగా కంపేరిజన్స్ వస్తాయి. ఇద్దరిలో డ్యాన్స్ ఎవరు బాగా చేసారనే దానికన్నా, ఐటెం సాంగ్ కు తగ్గ ఎక్స్ ప్రెషన్స్ తో కూడిన స్టెప్పులు ఎవరు బాగా వేశారనేదే జనాల్లోకి వెళుంది.అలానే 'కిస్సిక్' పాటకు దేవిశ్రీ ప్రసాద్ ఎలాంటి ట్యూన్ కంపోజ్ చేసారు? చంద్రబోస్ ఎలాంటి లిరిక్స్ రాశారు? ఆ పాటను సుకుమార్ ఎలా తెరకెక్కించారు?.. ఇలా ప్రతీ దాన్ని 'ఊ అంటావా' పాటతో కంపేర్ చేస్తారు. అన్నిటికంటే ఎక్కువగా సమంతతో శ్రీలీలను పోల్చి చూస్తారు. ఇప్పటికే విడుదలైన పోస్టర్ లో శ్రీలీలను చూస్తుంటే, గ్లామర్ ట్రీట్ ఇవ్వడంతో పాటుగా స్టెప్పులు ఇరగదీసినట్లు అనిపిస్తోంది. ఇక ఐటెం సాంగ్ లో ఎక్స్ ప్రెషన్స్ లో ఎలా రాబట్టుకోవాలో సుక్కూకి బాగా తెలుసు. ఇవన్నీ వట్కౌట్ అయితే మాత్రం శ్రీలీల స్పెషల్ సాంగ్ ప్రేక్షకుల్ని ఉర్రూతలూగించే అవకాశం ఉంది. ఇది హిట్టయితే బాలీవుడ్ జనాలు కూడా అమ్మడి వైపు చూసే ఛాన్స్ ఉంటుంది. ఇదిలా ఉంటే 'పుష్ప 2' ప్రత్యేక గీతం కోసం శ్రీలీల భారీగానే డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది.

# పవన్ వీరమల్లు కంటే ముందు గ్యాంగ్‌స్టర్..!



పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటికీ మధ్యలో ఉన్న హరి హర వీరమల్లు, ఓజీ సినిమాల షూటింగ్స్‌ను ముగించేందుకు వీలున్నప్పుడు డేట్లు ఇస్తూ వస్తున్నారు. ఇటీవల వారం రోజులు ఓజీ కోసం, మరో వారం రోజులు హరిహర వీరమల్లు సినిమా కోసం కేటాయించి షూటింగ్‌లో పాల్గొన్న విషయం తెల్సిందే. ఈ రెండు సినిమాలు సైతం వచ్చే ఏడాది సమ్మర్‌లో విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. ఎవరికి వారు తమ సినిమాను సమ్మర్ కానుకగా విడుదల చేస్తామని ప్రకటించారు. ఇంతకు 2025 సమ్మర్‌లో పవన్ నుంచి రాబోతున్న సినిమా ఏది అంటే 'ఓజీ' అనే పేరు ఎక్కువగా వినిపిస్తోంది. హరిహర వీరమల్లు సినిమాను సమ్మర్‌కు విడుదల చేయాలని నిర్ణయించుకున్నప్పటికీ షూటింగ్ ఆలస్యం అయ్యే అవకాశాలు ఉన్నాయి. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం ఓజీ సినిమా షూటింగ్‌ను ముందుగా పూర్తి చేయాలని పవన్ భావిస్తున్నారట. అదే కనుక నిజం అయితే ఓజీ సినిమా వచ్చే ఏడాది సమ్మర్‌లోనే ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఎప్పటిలాగే హరి హర వీరమల్లు సినిమా విడుదల తేదీ మళ్లీ వాయిదా పడే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఓజీ సినిమా విడుదల అయిన కొన్ని నెలల తర్వాత వీరమల్లు వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది.సినిమాను రెండు పార్ట్‌లుగా విడుదల చేయబోతున్నారనే ప్రకటన వచ్చింది.

EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY BOLLEPAKA RAJESH,PRINTED AT AMULYA PUBLICATIONS & PRINTERS GRAPHICS,H-NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA,DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151."PUBLISHED AT H.NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA, DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151.EDITOR : BOLLEPAKA RAJESH,RNI: TELTEL/2023/88710,"CELL:9493669669, MAIL ID:telanganamuchatlu.in@gmail.com,Website:telanganamuchatlu.in